# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

**శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా**

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 37 సంచిక 11

పేజీలు 44

జులై 2018

**5సం॥ల చందా రూ. 250**

**2సం॥ల చందా రూ. 120**

**సంవత్సర చందా రూ. 60**

**విడిప్రతి వెల...... రూ. 5**

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి.

M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

**ఈ సంచికలో ............................. ....... పేజీ**

భద్రవాక్యం ........................................4
శ్రీబాబూజీ ఉవాచ........................................ 6
అమ్మమాట........................................ 9
త్రిపురా రహస్యం ........................................ 11
అహేతుక భక్తి ........................................13
జులై 2018లో శ్రీమాతాజీ వారి కార్యక్రమములు ............15
వార్తా లహరి ........................................17
యోగవాశిష్ఠము ........................................ 24
సృష్టి - మాయ ........................................26
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు........................................28
పరిప్రశ్న ........................................ ..29
శ్రీకృష్ణ కర్ణామృతము ........................................31
సుఖంలో రకములు ........................................32
అణిమాద్యష్ట సిద్ధులు ........................................34
కైవల్యోపనిషత్ ... ........................................36
సమర్థ సద్గురునాథుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ........................................41

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

**న భూమిరాపో నచ వహ్నిరస్తి।**
**న చానిలోమేస్తి న చాంబరం చ।**
**ఏవం విదిత్వా పరమాత్మ రూపమ్।**
**గుహాశయం నిష్కళమద్వితీయమ్।**
**సమస్త సాక్షిం। సదసద్విహీనమ్।**
**ప్రయాతి శుద్ధం పరమాత్మ రూపమ్॥**

(కైవల్యోపనిషత్తు 23, 24 శ్లోకాలు)

శ్రద్ధగా గురుమూర్తి ఆదేశానుసారం సాధన కొనసాగించే సాధకుడు వివేకవంతమైన విచారణ ద్వారా ఉదయించే సందేహ నివృత్తి కోసం, సద్గురుమూర్తి శిష్యునిలో విశ్వాసాన్ని పెంపొందించే నిమిత్తం తాను పొందే అనుభూతిని వివరించే మంత్రం ఇది.

గురుదేవులు శిష్యునికి బోధిస్తూ 'నాకు భూమి, నీరు, అగ్ని, ఆకాశము, వాయువు ఏవీ లేవు. నేను అద్వితీయుడను. సర్వసాక్షిని. హృదయ కుహరంలో వ్యాప్తమై వున్న శుద్ధమైన పరమాత్మ రూపమును ఎరిగి, ఆ రూపమునే నేను పొందుచున్నాను.'

గురుదేవుడు ప్రభోదించిన విశేషమైన ఈ బోధ శిష్యుని మనస్సుపై శాశ్వత ముద్రను వేస్తుంది. ఎంత సాధన చేసిన శిష్యుడైనా తన మనస్సుని అధిగమించగల్గుతాడు కానీ, తన కళ్ళ ఎదుట యథాతథంగా గోచరించే ప్రపంచమునుగానీ, పంచమహా భూతాలను గానీ కాదన గలడా? అయితే నిశ్చల ధ్యాన సమయములో మాత్రం తనలోతాను వున్నప్పుడు అటువంటి అతీతానుభూతిని పొంద గలుగుతాడేమో!

పంచమహాభూతాలలో పృథ్వి స్థూలమైనది. దానికి తన సహజ గుణమైన గంధమే కాకుండా, శబ్ద, స్పర్శాది గుణాలన్నీ కూడా వుంటాయి. అందువలన అది పంచేంద్రియాలతో తెలుసుకోబడుతుంది.

పంచమహాభూతాలలో ఆకాశము సూక్ష్మతమమైనది. దాని గుణము శబ్దము. ఆకాశము బుద్ధి గ్రాహ్యము. బుద్ధి ద్వారా వ్యవహరించ బడుతున్నంతసేపూ ఆకాశ భావం నుండి తొలగటం అసంభవము. అందువలన ధ్యానానికి శబ్దము సవికల్ప సమాధిలో కూడా అంతరాయం

కలిగిస్తుంది. అందువలన బుద్ధిని అధిగమించినవాడు ఆత్మానుభూతిని పొంది పంచభూతాలకు అతీతంగా ఆత్మసాక్షాత్కారమును పొందిన సాధకుడు ఉండ గలుగుతున్నాడు.

ఆత్మసాక్షాత్కారమును పొందిన సాధకుడు పరిమిత భావము నుండి ప్రకృతి బంధాల నుండి విముక్తుడవుతున్నాడు. ఆత్మ సర్వవ్యాపి అయినందువలన దానికి పరిమితి లేదు. అందువలన అది అక్షరము, నిత్యము, నిరుపాధికము, అద్వితీయము. ఆత్మ సర్వసాక్షి. దేహ, మనో, బుద్ధుల లక్షణాలు దానికి అంటవు. బాహ్యప్రపంచములో సత్తు, అసత్తును నిర్ణయించేది బుద్ధి. కాని బుద్ధిని ప్రకాశింపజేసే ఆత్మవస్తువునకు ఈ ద్వంద్వములు అంటవు. ఆత్మవస్తువు గుహ్యమైన హృదయ కుహరములో వున్నట్లు మనం సహజంగా చెప్పుకుంటాము. కానీ అది సర్వవ్యాపకమైనది.

ఒక దీపం తన కాంతిని అన్ని వైపులా ప్రసరింపజేస్తుంది. కానీ కాంతికి ఆధారమైన దీపం ఒక కేంద్రంలో వున్నట్లు ఉపమానంగా తెలుసుకోవడానికి తోడ్పడుతుంది. సాధకుడు తన హృదయ కుహరంలోని ఆత్మజ్యోతిని దర్శించి, ఆత్మానుభూతిని పొందవలెనంటే అతనిలో ప్రేమ, కరుణ, శాంతి, దయ అనేవి ప్రస్ఫుటంగా వ్యక్తమవ్వాలి. అటువంటి సాధకుడే శ్రద్ధాళువు, పరిపూర్ణుడు, ఆత్మజ్ఞాని.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**జూలై 2018**

08 ఆదివారం - శ్రీగురుదశమి - ఉదయం 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్తసమారాధన.

23 సోమవారం - తొలి ఏకాదశి, సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

27 శుక్రవారం - ఆషాఢ (గురు) పౌర్ణమి, సాయంత్రం 5-30గం॥లకు, శ్రీ సద్గురుపాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

**ఆగస్ట్ 2018**

06 సోమవారం - శ్రీగురుదశమి - సాయంత్రం 5-30గం॥లకు, శ్రీ సద్గురుపాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

26 ఆదివారం - రాఖీ పౌర్ణమి, ఉదయం 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

# శ్రీబాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

8-1-1980

శ్రీ బాబూజీ వాకింగ్ చేస్తూ "అటుచూడండి" అని శ్రీ ఆదినారాయణ శాస్త్రిగారి కుమారుడిని చూపించి "వాడు అసలు బ్రతికి బట్టకట్టవలసిన వాడుకాదు. గుడివాడలో ఉండగా వాడికి చాల జబ్బుచేసింది. వాడికి పోలియో లాంటిది వచ్చి, కాళ్ళు, చేతులు, మెడ కండరాలు స్వాధీనం తప్పి మాటకూడా పోయింది. డాక్టర్లు అంతా తమ అశక్తతను వ్యక్తం చేశారు.



శాస్త్రిగారు అర్థించారు. శాస్త్రిగారి మీద ఉన్న ప్రేమకొద్దీ దానికి నివారణోపాయాన్ని తెలియజేశాను. అయితే మీ విశ్వాసం ఏ మాత్రం లోపించినా ఫలితం ఉండదు అని చెప్పాను. ఆదినారాయణ శాస్త్రికి నేనంటే భక్తి, విశ్వాసం ఉన్నాయి. ఆయన భార్య మాత్రం నన్ను విమర్శించింది కాని అటువంటి విమర్శలకుగాని, పొగడ్తలకు చలించేవాడిని కాదు. నేను చేయదలచుకుంటే చేసేవాడిని. అందుచేతనే వాడికి స్వస్థత చేకూరింది. వాడికి మాట కూడా వచ్చింది. కావాలంటే కనుక్కోండి. ఏరా శాస్త్రీ! ఏమంటావ్? ఓహో! నువ్వు బ్యాంక్ ఆఫీసర్ కదూ! నిన్ను ఒరే! అని సంబోధించటం నాదే పొరబాటు నిజమేనా శాస్త్రి గారూ?" అన్నారు శ్రీ బాబు.

ఆదినారాయణ శాస్త్రిగారు "తమరు చెప్పింది యథార్థమే" అని గట్టిగా అందరూ వినేటట్లుగా సమాధానం ఇచ్చారు. శ్రీ బాబూజీ శాస్త్రిగారి పుత్రుడిని చూపిస్తూ "వీడి పేరు కన్నయ్య. కామిక్ యాక్టర్!. గురుదేవులపైన చెదరని విశ్వాసం ఉండాలి . ఎటువంటి సంకోచం వుండరాదు. నిష్కలంకమైన మనస్సు మాత్రమే విశ్వాసం కలిగిస్తుంది" అన్నారు.

మీకొక దృష్టాంతం చెప్తాను. "ఒకసారి దుర్వాస మహాముని శ్రీకృష్ణ పరమాత్మ దర్శనార్థం వచ్చారు. వారిని సకల మర్యాదలతో ఆహ్వానించి యమునానది ఆవలి ఒడ్డున బస ఏర్పరిచారు. ఆయనకు కావలసిన ఆహార సదుపాయాలను సమకూర్చే పని శ్రీ రుక్మిణీదేవికి అప్పగించారు. యమునానది వరదల్లో భీభత్సంగా ఉంది. రుక్మిణీదేవి పాదచారియై నదికి ఆవలి ఒడ్డున ఉన్న దుర్వాసునికి ఆహారం తీసుకొని వెళ్ళాలి. ఎలా? రుక్మిణిదేవి శ్రీకృష్ణపరమాత్మకు ఈ విషయాన్ని తెలియజేసి ఏదైనా ఉపాయం చెప్పమని వేడుకొంది. కృష్ణపరమాత్మ తనలోతాను నవ్వుకొని "నేను నిత్యోపవాసి అయిన శ్రీ దుర్వాసునకు ఆహారము తీసుకొని వెళుతున్నాను. కాబట్టి నాకు దారి ఇవ్వు" అని యమునానదిని ప్రార్థించు అని రుక్మిణీదేవికి సలహా ఇచ్చారు.

రుక్మిణీదేవి కృష్ణపరమాత్మ చెప్పినట్లే ఆచరించి ఆహారాన్ని దుర్వాసునికి అందజేసింది. అయితే తిరిగి యమునానదికి ఈవల ఒడ్డుకు వచ్చే మార్గం ఏమిటి? అని ఆలోచించి, సరే ఆ మార్గాన్ని చూపమని దుర్వాసుని కోరదాం అని అనుకొని, రుక్మిణీదేవి దుర్వాసుణ్ణి ఉపాయం చెప్పమని ప్రార్థించింది. దుర్వాసుడు రుక్మిణీదేవితో "నేను అస్ఖలిత బ్రహ్మచారియైన కృష్ణ పరమాత్మ వద్దకు పోతున్నాను కనుక నాకు దారి ఇవ్వు" అని ఆ నదిని ప్రార్థించు అన్నాడు. రుక్మిణీదేవి ఆ విధంగా ప్రార్థించి యమున దారి ఇస్తే శ్రీకృష్ణ పరమాత్మ వద్దకు చేరింది.

శ్రీ బాబూజీ ఇంకా మాట్లాడుతూ "నిష్కళంకమైన మనస్సు పరమాత్మపై లగ్నమైనప్పుడు ఇంద్రియాలు నిర్వహించే ఏ కార్యమునకైన కళంకము ఉండదు. ఇంద్రియాలు మనస్సుని నిర్దేశించినప్పుడు మాత్రమే మనస్సు వికారములను పొందుతుంది. మనలోని ఆత్మ వస్తువు గోచరము కాకుండా అహంకార మమకారములనే ముసుగు అడ్డుగా ఉంటుంది. ఆ ముసుగు వల్లనే ఇంద్రియ వికారము కలుగుతుంది.

దర్పణంలో మన ముఖమును సందర్శించినపుడు, మన ముఖంపై గల మచ్చ దర్పణంపై కనబడుతుంది. దానికి లోపము దర్పణముదా? మన ముఖంపై నున్న మచ్చను తొలగించుకుంటే, అది దర్పణంలో కూడా కనబడదు. దీపం చుట్టూ ఒక గాజు చిమ్నీని వుంచామనుకోండి. అది కాంతిని ఎక్కువ ప్రసరింపజేయటానికి

తోడ్పడుతుంది. కాని ఆ గాజు చిమ్నీపై మసిపూత ఉందనుకోండి. అది కాంతిని ప్రసరింపజేయగలుగుతుందా? ఆ దోషము గాజు చిమ్నీదా? కాంతిదా? మసి అనబడే ముసుగు తొలగినప్పుడు గాజు చిమ్నీ తిరిగి తన సహజ లక్షణాన్ని పొందుతుంది. అసలు గాజుచిమ్నీనే తొలగించినప్పుడు ఇక మసిపట్టే అవకాశమే ఉండదు కదా. కాబట్టి ఆత్మ దర్శనాన్ని పొందటానికి అజ్ఞానమనే ముసుగుని తొలగించుకోవాలి. చీకటి, వెలుగులో లయించిపోతుంది. ఖండత్వము అఖండములోని అంతర్భాగమే కదా. ఘటాకాశము మహాకాశములో లగ్నమై లీనమైపోతుంది. మనస్సు భగవానునియందు నిలిపి నిత్యకర్మలను శ్రద్ధగా చేయటంవలన భగవంతుని అనుగ్రహం పొందవచ్చు. ఒక మొక్కను మనం శ్రద్ధగా పెంచామనుకోండి, ఆ మొక్కకు ఎప్పుడు ఏది అవసరమో వాటిని పరమాత్ముడే చేకూరుస్తాడు. ఆ మొక్క మొదట రెబ్బలు, ఆకులు వేస్తుంది. తర్వాత పుష్పాలు, పిందెలు, కాయలు ఏర్పడతాయి. అయితే మనం చేయవలసిందల్లా ఆ మొక్కను శ్రద్ధగా పెంచడం, అదే గురుదేవుడిచ్చిన లక్ష్యార్థమునందు శ్రద్ధ కలిగి వుండటమే.

మనం నిత్యకర్మ చేస్తూ విరామ సమయంలో భగవంతుని రూపము మనస్సులో నిలుపుకొని ధ్యానించుట వలన, క్రమేపి మనస్సు పరమాత్మ ఆధీనమై ఆ ధ్యానమే తపస్సుగా మారుతుంది. ఇంక కావలసింది ఏమిటి? అట్టి ఆనందాన్ని రుచి చూసిన మనస్సు భువిలో ఉన్న ఏ ఆనందాన్నీ కోరదు. శ్రీ నారద మహర్షి 'ఓం నమో భగవతే వాసుదేవాయ!' అనే మంత్రాన్ని ధృవునికి ఉపదేశించాడు. ఆ మంత్రాన్ని విశ్వాసంతో ధ్యానించి శ్రీ మన్నారాయణుని కటాక్షం పొందాడు ధృవుడు. శ్రీమన్నారాయణుడు ఎన్ని సుఖాలిస్తానన్నా ఆత్మానందాన్నే కోరుకున్నాడు గాని ప్రాపంచిక సుఖాల్ని కోరుకోలేదు ధృవుడు. చివరికి రాజ్యాన్ని పాలించినప్పటికీ మనస్సు పరమాత్మునియందే నిలిపి రాజ్యపాలన నిర్వహించాడు.

నిత్యకర్మలో ప్రతిపనిని పరమాత్ముని కార్యంగా ఆచరించి ఫలితం ఏదైనా సంతోషంతో స్వీకరించేవాడు శాంతిని పొందగలుగుతాడు. అది రాజయోగంలోనే సాధ్యపడుతుంది" అన్నారు శ్రీబాబు.

(గత సంచిక తరువాయి)

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## శ్రవణం ఎలా చేయాలి?

శ్రవణం చాలా ముఖ్యమని అందరికీ తెలుసు. కానీ శ్రవణం ఎలా చేయాలో ఎంతమందికి తెలుసు? శ్రీ గురుదేవులు ఎప్పుడూ తమ బోధామృతంలో 'గురుదేవుని యందు అచంచల విశ్వాసము, గురుదేవుల ఆజ్ఞ తు.చ. తప్పకుండా పాలించిననాడు నీకు సంభవము కానిది ఏదీ వుండదు' అని నొక్కిచెప్పేవారు. కనుక గురుబోధా శ్రవణం చేసేటప్పుడు సంపూర్ణ విశ్వాసం కలిగి వినాలి. 'నేను విన్నది సాధించి తీరాలి' అనే పట్టుదల కలిగి వుండి వినాలి. ఎన్నాళ్ల నుండి వింటున్నా నాకు ఆనందం దొరకటంలేదు అనే ఆవేదన కలిగితే పట్టుదల అదే వస్తుంది. పట్టుదల వుంటే నీవు విన్నది నీవు ఆచరించ



గలుగుతావు. శ్రవణం చేసినది నిజం అనటానికి నీ ఆచరణే కారణము అవుతుంది.

నేను మీలో ఒకరిని 'ఒరే నాన్నా! నాకు ఒక గ్లాసుడు మంచినీళ్ళు పట్టుకురా!' అన్నానుకోండి. వాడేం చేస్తాడు? పరుగు పరుగున వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి నాకు ఈయడూ? అలా కాకుండా, నేను అన్నమాట విని కూడా వాడు అలాగే కూర్చుని వుంటే, వాడు నా మాట విన్నట్లా? విననట్లా? కనుక శ్రవణం చేసినంత మాత్రాన చాలదు. మనం విన్న గురుబోధను మననం చేసుకుని, ఆచరించిన నాడే, మనం గురుదేవులు ప్రసాదించే ఆనందానికి వారసులమవుతాము.

మనకు ఆకలి వేసింది, తినాలి అని తెలుసు. కానీ మనకు తినడం ఎవరు నేర్పారు? ఎవ్వరూ నేర్పలేదు. పసితనంలో తల్లి తినిపిస్తుంది. తరువాత కొన్ని మెలకువలు నేర్పిస్తుంది. ఆపైన ఎవరికి వారు తినవలసినదే కదా! అదేవిధంగా గురుమూర్తి మనకు బోధ చేస్తారు. లక్ష్యార్థం ప్రసాదిస్తారు. ధ్యానం ఎలా చేసుకోవాలో చెబుతారు. కానీ ధ్యానం చేయవలసింది మనమే కదా! భగవన్నామ స్మరణ వున్న

చోట మరణ భయం లేదు. నామాన్ని తైలధారవలె చేయాలి. జనరేటర్ ఎంత స్పీడుగా తిరుగుతుందో అలా నామాన్ని జపించాలని శ్రీగురుదేవులు చెప్పేవారు. అంటే స్పీడుగా ఓం నమశ్శివాయ.... ఓం నమశ్శివాయ అని గుక్కతిప్పుకోకుండా అనటం కాదు. నామాన్ని జపించేటప్పుడు నామానికి నామానికి మధ్య నీ మనస్సు వేరేది ఏదీ సంకల్పించరాదు. జనరేటర్ ఎంత స్పీడుగా తిరిగితే అంత కరెంట్ ఉత్పన్నమయినట్లు, నీవు ఎంత ఏకాగ్రతతో నామాన్ని చేస్తావో, నీలో అంత శక్తి ఉత్పన్నమవుతుంది. మహాత్ములు అందించే సూచనలను అందుకోవాలి.

'మనది మార్జాల కిశోర న్యాయము' అని శ్రీగురుదేవులు శెలవిచ్చారు. మన చెయ్యి ఆయన పట్టుకున్నారు. 'నీ బాధ్యతలన్నీ నేనే మోస్తున్నాను' అన్నారు. ఇక అటువంటప్పుడు భయం ఎందుకు?

**'Why fear? I am here**
**Said this Babu ! Sri Kali Babu!'**

'ఎందుకు భయం? ఇచ్చాను అభయం!' అన్నారు బాబు మన కాళీబాబు. మనకున్నారు 'బాబు మన హృదయ బాబు!'

గురుమూర్తి అందించిన సూచనలను గుర్తించి, విశ్వాసంతో ఆచరించు. నీకు సత్యవస్తువు దొరికి తీరుతుంది. 'నా గురుదేవులకు ఇష్టమైనట్లు నేను నడుచుకుంటున్నానా, లేదా?' అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో.

అభిన్నమైన అనుభూతి కలగటానికి, భిన్నమైన ఒక ఉపాధి కావాలి. కనుక భగవంతుడిచ్చిన ఈ దివ్యమైన మానవ జన్మని వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోండి! త్వరపడండి! ఏ క్షణం మన ఆఖరి క్షణమో ఎవరికీ తెలియదు.

'ఈ క్షణమే నీదనుకో! మరుక్షణమే లేదనుకో! అవాంతరాలను సవాలు చేసి, అవకాశాలుగ మార్చుకో! లే! మేలుకో! తెలివి తెచ్చుకో! గమ్యం వరకూ దూసుకుపో! "

# త్రిపురా రహస్యం

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

## జ్ఞాన ఖండం

దత్తాత్రేయుడు: సత్సంగం వల్ల శ్రేయస్సు ప్రాప్తిస్తుంది. " నాకోర్కెలకు భంగం కలుగరాదు" అని ఈశ్వరానుగ్రహం కోరి ఈశ్వరభక్తుడవుతాడు. తత్సంబంధమైన శాస్త్రాలు చదువుతాడు. ఏ విధంగా చేస్తే కర్మ ఫలం కలుగుతుంది అని సత్పురుషుని ఆశ్రయిస్తాడు. ఈ విధంగా పరమేశ్వరుని స్మరణ వల్ల, జపం వల్ల, తపస్సు, హోమాలవల్ల కర్మలలోని లోపాలు తొలగిపోతాయి. అంతట అత్యంత దుర్లభమైన సంసార నివృత్తి లభిస్తుంది. అపరాధము, కర్మము, కామమనే వాసనలను జయించినా ఈర్ష్య ఉంటే జ్ఞానం కలుగదు. నిదిధ్యాసనం అభ్యాసం చేస్తే వాసనలన్నీ నశిస్తాయి. జ్ఞానానికి ప్రతి బంధకం తొలగిపోతుంది. చిరకాల నిదిధ్యాన సాధన వలన విజ్ఞానం కలుగుతుంది. ఎక్కువగా సమాధి దశలో ఉంటాడు. అందువలన లోక వ్యవహారం, శరీరయాత్రకు కావలసినంత మాత్రమే వుంటుంది. ఈ సమాధి అభ్యాసం వల్ల వాసనలు నశిస్తాయి. జ్ఞానులకు కూడా ప్రారబ్ధం ఉంటుంది. కాని దానిని జ్ఞానాగ్ని దగ్ధం చేస్తుంది. ప్రారబ్ధం అనే బీజానికి సుఖ దుఃఖ ప్రాప్తి అంకురం. జ్ఞానులకు సుఖ దుఃఖాలు కలిగినా వారు వాటిని అనుభవింపరు. హర్షోద్వేగాలు వారికి ఉండవు. అదే సామాన్యునికి, ఉత్తమజ్ఞానికి కల భేదం. మనస్సుయొక్క నిశ్చలత్వమే ఉన్మనీదశ.



### 20వ అధ్యాయం

దత్తాత్రేయుడు: జ్ఞానుల వ్యవహారాలు ఏ విధంగా ఉంటాయో తెలియ జేయటానికి నీకు ఒక పూర్వ వృత్తాంతాన్ని వివరిస్తాను: సత్యలోకంలో బ్రహ్మ సభలో జరిగిన జ్ఞాన ప్రసంగంలో అంతా బ్రహ్మను అడిగారు,"మాలో వ్యవహారాలు భిన్నంగా ఉంటున్నాయి. మాలో కొందరు సమాధిలో వుంటున్నారు; కొందరు శాస్త్ర చర్చలలో ఉంటున్నారు; కొందరు భక్తి పరులు; కొందరు కర్మిష్ఠులు; కొందరు లోక వ్యవహారాలలో ఉంటున్నారు. వీరిలో ఎవరు శ్రేష్ఠులు? బ్రహ్మ" ఈ విషయం నాకు పూర్తిగా తెలియదు. సర్వజ్ఞుడైన పరమేశ్వరుని అడుగుదాం" అని విష్ణువును కూడా తీసికొని ఆయనను ఋషులు అడిగిన ప్రశ్నను అడిగారు. ఈ దేవతలు విశ్వాసలోపం చేత నా

అభిప్రాయాన్ని త్రోసిపుచ్చుతారు అని భావించి, "విద్యాస్వరూపిణి అయిన పరమేశ్వరిని ధ్యానిద్దాం" అన్నాడు. వారు చ్చిచ్ఛరీరిణి (జ్ఞానమే శరీరముగా కలది) అయిన త్రిపురా దేవిని ధ్యానించారు.

అప్పుడు మేఘ గర్జనలాంటి వాణి వినిపించింది."మీరు ఏ కోర్కెతో నన్ను ధ్యానించారు? నన్నే స్వాత్మగా భావించే వారి కోర్కెలను నేను వెంటనే తీరుస్తాను." దేవతలు ఆమెను స్తుతించి, "దేవీ! నీ రూపాలలలో 1.ఏది పరము? 2. ఏది అపరము? 3. ఏది ఐశ్వర్యరూపము? నీ శక్తి స్వరూపం ఏమిటి?4. నీ జ్ఞాన స్వరూపం ఏమిటి? 5. నీ జ్ఞానానికి ముఖ్య ఫలం ఏమిటి? 6.దానికి ముఖ్యమైన సాధనం ఏది? 7.ఎవడు సాధకుడు? 8. ఎవడు సిద్ధుడు? 9. అన్నిటికంటె ఉత్తమమైన సిద్ధి ఏది?10. సిద్ధులలో శ్రేష్ఠుడెవరు?- ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు తల్లీ!"

"ఋషులారా నా సమాధానాలు వినండి: 1. పరా ప్రతిభయే నా పర రూపం; 2.భక్తానుగ్రహంకోసం స్వస్వాంతర్య మహిమచే ఆవిర్భవించిన పరచిదాత్మయే నా సగుణరూపం. అదే అపరరూపం; 3. నా ఐశ్వర్యరూపం అనంతం, అద్వయం, జ్ఞానమయం. ఏ కారణం లేకనే జగదాకారంగా ప్రకాశిస్తాను. నేను అన్నిటికీ ఆధారంగా ఉన్నాను. అన్నిటిలో ఉన్నాను. కేవలం చిద్రూపిణిగా ఉన్నాను. నా మాయాశక్తితో నన్ను తెలిసికొనలేకపోతున్నారు. గురువుని ఆశ్రయించి నా ఆత్మతత్త్వాన్ని తెలుసుకొని మక్తి పొందుతున్నారు; 4. నా జ్ఞానం 4 విధాలుగా ఉన్నది. ఉపాసనారూపం; ద్వైతరూపం; అద్వైతరూపం; అపరోక్షానుభవరూపం. 5. విజ్ఞానం చేత, శారీరికాలు, మానసికాలు అయిన దుఃఖాలు నశిస్తాయి;6. మహామోక్షానికి తత్పరత్వము సాధనము. నిశ్చయజ్ఞానం కలగటానికి మూలక్షేదమే ముఖ్యసాధనం. మోక్షాన్ని ఏ విధంగానైనా సాధించితీరుతాను అనే తత్పరత ఉండాలి. మోక్షం ఉందో లేదో అనేది సంశయం. మోక్షం లేనే లేదు అన్నది విపర్యయం - వీటిని నిశ్చయజ్ఞానంతో తొలగించాలి. వైరాగ్య సంపదతో వాసనలను జయించాలి;7.తత్పరత్వం ఉన్నవాడే సాధకుడు;8. దేహతాదాత్మ్య భావన (మౌఢ్యం) లేని స్థితియే సిద్ధి; 9. ఆత్మ సిద్ధియే ఉత్తమ సిద్ధి; 10. జ్ఞాన సిద్ధి కలవాడు సిద్ధులలో ఉత్తమ సిద్ధుడు. అతడు చిద్రూపంకంటె ఇతరమైనది ఏదీ లేదు అని భావిస్తాడు. మోక్షాన్ని కోరనే కోరడు. జీవుడు నిజంగా బద్ధుడు కాడు అని తెలుసు కాబట్టి - అటువంటిఉత్తమ సిద్ధునకు నాకు భేదమే లేదు. మహర్షులారా! మీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాను. దీనిని తెలిసికొన్నవాడు మోహంలో పడడు. ఇది విన్న తరువాత ఋషుల సంశయాలు తొలగి పోయాయి.

-సశేషం

# అహేతుక భక్తి

-మురళి

భగవంతుడు సర్వాంతర్యామి. మనము ఏం చేస్తున్నామో ఆయనకు తెలుసు. మానవులు అనేక వ్యాపకాలలో మునిగి భగవంతుణ్ణి మరుస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హృదయ పూర్వకంగా భగవంతుణ్ణి ప్రార్థించాలి. తీరిక సమయాలలో ధ్యానం, భజనలు చేయాలి. తీరికలేదు అనుకోవటం మనలను మనం మోసం చేసుకోవటమే. వ్యాపకాలకు తీరికలేదని వదిలేస్తున్నామా? అలాగే మన నిత్య ప్రార్థన, సాధనలకు తగిన సమయాన్ని మనమే కేటాయించుకోవాలి. మీ జీవితంపై భగవంతుడికి అధికారాన్నివ్వండి. ఆయనే నడిపించు కుంటాడు.

భగవంతుడు మనలను సంసారంలో ఎందుకు వుంచాడని కొంతమందికి సందేహం కలుగుతుంది. అది ఆయన ఇచ్ఛ. సృష్టిని కొనసాగించడానికి మార్గం యీ సంసారం. కామినీ కాంచనల ద్వారా మనలను మైమరపిస్తూ వుంటాడు.

బియ్యాన్ని పెద్ద పెద్ద బస్తాలతో గిడ్డంగిలో నిల్వచేస్తారు. ఎలుకలు అటువైపు రాకుండా వుండేందుకు చక్కెరలో కలిపిన పేలాలను అక్కడ వుంచుతారు. ఆ చక్కెరలో మైమరచి ఎలుకలు రాత్రంతా ఆ పేలాలను కొరుకుతూ వుంటాయి. బియ్యం వైపుకు వెళ్ళవు. కాస్త ఆలోచించి చూస్తే ఒక సేరు వడ్ల నుంచి పద్నాలుగు సేర్ల పేలాలు తయారవుతాయి. అలాగే కామినీ కాంచన సుఖం కంటే భగవదానందం చాలా రెట్లు ఎక్కువ. భగవద్రూపాన్ని చింతన చేస్తే రంభ, తిలోత్తమాదుల సౌందర్యం కూడా చితాభస్మంలా తోస్తుంది. భోగ వాంఛలు తీరనంత వరకూ మనోవ్యాకులత తొలగదు. కామినీ కాంచనాల పట్ల తృష్ణ తీరనంతవరకూ జగజ్జనని జ్ఞాపకమైనా రాదు.

"ప్రభూ! నాకు ముక్తి, కీర్తి, సంపద, రోగ నివారణ - ఇవేమీ వద్దు. కేవలం నిన్ను మాత్రమే కోరుకుంటున్నాను" అనేదే అహేతుక భక్తి. అది సంపాదించుకోగలిగితే చాలా మంచిది. ప్రహ్లాదునిది అహేతుక భక్తి. అతడు భగవంతుని పట్ల శుద్ధ నిష్కామ భక్తిని కలిగి వుండేవాడు.

'స్వస్వరూపాన్ని తెలుసుకోవాల'ని వేదాంతం చెబుతోంది. కాని

'అహం'ను త్యజింపనిదే ఇది సాధ్యం కాదు. అహం ఒక కర్ర వంటిది. కర్రను నీటిపై వుంచితే అది నీటిని రెండు భాగాలు చేసినట్లుగా తోస్తుంది. అలాగే 'అహం' నేను వేరు, నువ్వు వేరు అనే భేద బుద్ధిని కలిగిస్తుంది. సమాధి స్థితిలో ఈ అహం నశించగానే అపరోక్షానుభూతి కలుగుతుంది.

జీవుడు తొలుత అజ్ఞాన స్థితిలో వుంటాడు. అతడిలో భగవంతుని గురించిన ఎరుక వుండదు. నానా వస్తువుల గురించిన ఎరుక వుంటుంది. తన చుట్టూ అనేక వస్తువులను చూస్తుంటాడు. అతడికి జ్ఞానం సిద్ధించినప్పుడు భగవంతుడు సకల భూతకోటిలోను నెలకొని వున్నట్లు ఎరుక కలుగుతుంది. ఉదాహరణకు కాలులో ముల్లు గుచ్చుకుంటే, మరొక ముల్లుతో ఆ ముల్లును తీసివేస్తాం. అంటే జ్ఞానమనే ముల్లుతో అజ్ఞానమనే ముల్లును బయటకు తీసివేస్తాం. తరువాతదైన విజ్ఞాన స్థితిని పొందినప్పుడు అజ్ఞానమనే ముల్లు, జ్ఞానమనే ముల్లు రెంటిని పారవేస్తాం. అప్పుడు భగవద్దర్శనం మాత్రమే కాదు, రాత్రిపగలు ఆయనతో మాట్లాడటం, ముచ్చటించటం కూడా జరుగుతుంది. భగవంతుడు ఒక్కడే సత్యం. తక్కినవన్నీ అనిత్యాలు, అసత్యాలు. సత్యవస్తువు గురించి సర్వదా విచారణ చేయాలి. వ్యాకులతతో భగవంతుణ్ణి ప్రార్థించాలి. భగవంతుడు మీవాడవుతాడు.

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ భక్తులు, ఆశ్రమవాసులు అయిన శ్రీమతి పాబోలు ధనలక్ష్మి (సత్యనారాయణ గారి భార్య) 12-6-2018 మంగళవారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 49 సంవత్సరాలు. సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# జులై 2018లో శ్రీ మాతాజీవారి కార్యక్రమములు

**జులై 2018**

15-7-18 ఆదివారం - అమెరికా నుండి రాజీవ్‌గాంధీ అంతరాష్ట్రీయ విమానాశ్రయంలో రాత్రి 8-15ని॥లకు విమానం దిగి, హైదరాబాద్ ఆశ్రమశాఖకు సుమారు రాత్రి 10గం.లకు చేరుకుంటారు.

16-7-18 సోమవారం - హైదరాబాద్ శాఖలోని కార్యక్రమాలలో పాల్గొంటారు.

17-7-18 మంగళవారం - తిరిగి నంబూరు కాళీవనాశ్రమానికి చేరుకుంటారు.

22-7-18 ఆదివారం - శ్రీ పరాశర ప్రసాద్‌గారి సహస్రచంద్రోదయ కార్యక్రమంలో పాల్గొంటారు.

23-7-18 సోమవారం - తొలి ఏకాదశి, శ్రీసద్గురుపాదపూజ పూర్తిచేసుకుని, అడవికొలనుకు బయలుదేరుతారు. అక్కడ సాయంత్రం 5గం. నుండి రాత్రి 8గం. వరకు సత్సంగ సమావేశంలో పాల్గొంటారు.

24-7-18 మంగళవారం - అడవికొలనులో శ్రీసద్గురుపాదపూజ మరియు సాయంత్రం 5 - రా. 8 గం. సత్సంగం 27-7-18 శుక్రవారం - శ్రీగురుపూర్ణిమ (ఆషాఢపూర్ణిమ). సత్సంగము, శ్రీసద్గురుపాదపూజ, చంద్రగ్రహణము, మరియు చాతుర్మాస్య దీక్ష ప్రారంభము.

29-7-18 ఆదివారం - శ్రీ మాతాజీ చెన్నై వెడతారు.

31-7-18 మంగళవారం - అక్కడ నుండి తెల్లవారుజామున 5-31ని॥ విమానంలో లండన్‌కు బయలుదేరుతారు. (యూరప్ యాత్ర)

## శుభాభినందనలతో ...



INDIGENEOUS anadig MAKE
CAKT-02, CAKT-05, CAKT-06 & TAK-011-03
ENGINE ROOM INSTRUMENTATION FOR EKM SUBMARINE
INDIGENOUS INSTRUMENTS FITTED ON
• INS SINDHUKESRI
• INS SINDHUGHOSH
• INS SINDHUSHSTRA
• INS SINDHURAJ
• INS SINDHUKIRTI
• INS SINDHUVIR
• INS SINDHUVIJAY
anadig systems

# వార్తా లహరి

1-5-18 మంగళవారం - మధ్యాహ్నం బయలుదేరి కర్నూలు జిల్లా, నందికొట్కూరుకు రాత్రికి చేరారు.

2-5-18 బుధవారం - నందికొట్కూరులో శ్రీ అయ్యప్పస్వామి గుడి ఆవరణ యందు శ్రీ ధర్మారెడ్డిగారు, ఇంకా కొంతమంది పెద్దల సహాయ సహకారాలతో నిర్మించబడిన 'శ్రీకాళీప్రసాద ఆశ్రితాశ్రయము' ప్రారంభోత్సవము, సంకీర్తన, సత్సంగము, మహాప్రసాదవితరణ జరిగినవి. సత్సంగంలో శ్రీధర్మారెడ్డిగారు, శ్రీనారాయణస్వామిగారు, తదితర పెద్దలు ముందు ఉపన్యసించారు. తరువాత శ్రీమాతాజీవారు మాట్లాడుతూ 'దైవమును ప్రత్యక్షముగా సేవచేయటమంటే ఇదే' వయస్సు మళ్ళి ఓపిక సన్నగిల్లి, జీవితంలో ఎన్నో ఆటుపోటులను తట్టుకుంటూ వున్నవారు ఈ పెద్దవారు. వారిలో వున్న పరమాత్మను దర్శిస్తూ సేవచేస్తే, పరమేశ్వర కృపకు తప్పక పాత్రులవుతాము. మనకు కూడా ముందు ముందు పెద్దవయస్సు రావటమనేది ఒకటి వున్నది. ఇప్పుడు మనం సేవలను అందిస్తే, రేపు భగవంతుడు మనకు త్రోవ చూపిస్తాడు. ....' అని తమ అనుగ్రహ భాషణను కొనసాగించారు.

మరల నంది కొట్కూరు నుండి బయలుదేరి బెంగుళూరు రాత్రి9-30గం. చేరారు.

3-5-18 గురువారం - ప్రాతఃకాల ప్రార్థన, అనుష్ఠానం, పూజ, తీర్థ ప్రసాదములు, సాయంత్రం ప్రార్థన అక్కడ వున్న భక్తులతో సత్సంగం.

4-5-18 శుక్రవారం - బెంగుళూరులో శ్రీ స్వస్వరూపానంద (కన్నాజి సుబ్బారావు) గారి స్వగృహము నందు త్రయాహ్నిక సత్సంగ దీక్ష ప్రారంభము. ప్రాతఃకాలం 4-30ని॥ సుప్రభాతం, ప్రార్థన, దీక్ష సంకల్పము, శ్రీవిఘ్నేశ్వర పూజ, కలశ స్థాపన, శ్రీ లలితాపరమేశ్వరీ అమ్మకు కుంకుమ పూజ, శ్రీగురుపూజ, తీర్థ ప్రసాదములు, మహాప్రసాద వితరణ జరిగినవి. సాయంత్రం 5గం. శ్రీకైవార అమర నారేయణ స్వామివారి ఆశ్రమము నందు శ్రీ లలితాసహస్రనామ పారాయణ, సంకీర్తన, సత్సంగము రాత్రి 8గం. వరకు జరిగినవి. తదుపరి తీర్థప్రసాదములు.

5-5-18 శనివారం - దీక్ష 2వ రోజు. తెల్లవారుజామున 4-30ని॥ సుప్రభాతము, ప్రార్థన, 6-30ని॥ శ్రీ జగన్మాత స్వరూప, శ్రీహనుమత్స్వరూప శ్రీసద్గురుదేవులకు పాదపూజ, రుద్రాభిషేకము, తమలపాకుల పూజ జరిగినది. ఉదయం 10గం.లకు సంకీర్తన, తీర్థప్రసాదములు, మహాప్రసాద వితరణ. సాయంత్రం 5గం. హనుమాన్‌చాలీసా పారాయణ 11సార్లు, సంకీర్తన, సత్సంగము, తీర్థప్రసాద వితరణ. (శ్రీకైవార అమర నారేయణ స్వామి ఆశ్రమము.)

6-5-18 ఆదివారము - ప్రాతఃకాలం 4-30ని॥ సుప్రభాతము, ప్రార్థన, కలశ స్వరూప శ్రీసద్గురుపాదపూజ, దీక్ష విరమణ, ఉద్వాసన, మంగళహారతి, ఆశీర్వచనము, ఉపాహారం వితరణ జరిగినది.

శ్రీకైవార అమర నారేయణ స్వామి ఆశ్రమము నందు ఉదయం 10గం. సాముహిక శ్రీసద్గురు పాదపూజలు, సత్సంగము, తీర్థము, మహాప్రసాద వితరణ. అనేకమంది భక్తులు ఆశ్రమ కార్యక్రమములో పాల్గొన్నారు. అక్కడ నుండి శ్రీమాతాజీవారు బెంగుళూరు నుండి ఆశ్రమ ప్రధాన కేంద్రం నంబూరుకు రాత్రి 2గం. లకు చేరుకున్నారు.

7-5-18 సోమవారం - శ్రీ సాంబశివరావుగారు గురుసాయుజ్యం చేరుకున్న సందర్భంగా శ్రీస్వామివారికి పాదపూజ, తీర్థప్రసాదవితరణ, అమ్మ వారి గురించి సంస్మరించటం జరిగినది. శ్రీమాతాజీ మధ్యాహ్నం 3గం. బయలుదేరి హైదరాబాదుశాఖకు రాత్రి 9గం.లకు చేరుకున్నారు.

8-5-18 మంగళవారం - హైదరాబాద్‌శాఖలో వుండి అక్కడ భక్తులతో సంకీర్తన, సత్సంగంలో పాల్గొన్నారు.

9-5-18 బుధవారం - తెల్లవారుజామున 3గం. శ్రీ మోహన కృష్ణ ప్రసాద్ గారి ఇల్లు ప్రారంభోత్సవం చేసి, ఆ దంపతులతో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పాలు పొంగించిన తరువాత శ్రీరాము గారి నూతన గృహం ప్రారంభోత్సవం, సద్గురుపాదపూజ ఆ దంపతులతో చేయించారు. తిరిగి మోహనకృష్ణగారింట్లో 11గం. సద్గురు పాదపూజ, మహాప్రసాద వితరణ జరిగినవి.

ఆ రాత్రి 7-25ని॥ శ్రీ బంకి లక్ష్మణమూర్తిగారి రెండవ కుమారుడు బంకి సురేష్‌గారి 'శ్రీసద్గురు అక్షయ సిల్వర్ పాలెస్'ను కూకట్‌పల్లిలో ప్రారంభోత్సవం చేసి, వారిచేత శ్రీసద్గురుపాదపూజ చేయించి, తీర్థ

ప్రసాదములు వారికి అందించి, వారిని ఆశీర్వదించి, రాత్రి 9-30గం. హైదరాబాదు నుండి ఆశ్రమానికి బయలుదేరారు.

10-5-18 గురువారం తె.జా 3గం.లకు గుండుగొలను ఆశ్రమశాఖకు చేరుకున్నారు. తిరిగి 7-30ని॥ బయలుదేరి, 8-30ని॥ పెదనింద్రకొలను శాఖకు చేరుకున్నారు. అక్కడ హనుమజ్జయంతి సందర్భంగా వట్టి సూర్యచంద్రరావుగారి కుమారులు నాగరాజు, కృష్ణప్రసాద్ దంపతులు శ్రీ ఆంజనేయ స్వామివారికి తమలపాకులతో, సింధూరముతో సహస్రనామ పూజ, మరియు శ్రీసద్గురుపాదపూజ చేసుకున్నారు. భక్త సమారాధన జరిగినది. సాయంత్రం 6గం. ప్రార్థన, సత్సంగం జరిగినది. శ్రీమాతాజీ ఆంజనేయస్వామివారి భక్తి గురించి ప్రసంగించారు.

11-5-18 శుక్రవారం - పెదనింద్రకొలను బ్రాంచిలోనే వుండి, అక్కడి నిత్యకార్యక్రమాలలో పాల్గొన్నారు.

12-5-18 శనివారం - తె॥జా॥ 2-50 ని॥ శ్రీగోలి విశ్వేశ్వరరావుగారు వారి పుత్రుడు గోలి వీరవెంకట సూర్య శ్రీనివాసరావు గారిచే నిర్మించబడిన శ్రీ కె.వి.పి కన్వెన్షన్ హాలు శ్రీమాతాజీగారు ప్రారంభోత్సవం చేశారు. తదుపరి శ్రీ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచము, అగ్ని ప్రజ్వలనము (క్షీరాన్నము చేయుటకు), శ్రీ సద్గురుపాదపూజ, అర్థఏకాహము ప్రారంభించినారు. సా॥ 5గం.లకు శ్రీ హనుమాన్‌చాలీసా 11సార్లు పారాయణ, సంకీర్తనకు మంగళహారతిచ్చి, సత్సంగము జరిపారు. ముందుగా శ్రీజపమాల ప్రసాద, తరువాత శ్రీమాతాజీ ప్రసంగించారు. యజమానుల అభ్యర్థన మేరకు అక్కడే వుండి, రాత్రి 12-10ని॥ గణపవరం నుండి బయలుదేరారు.

13-5-18 ఆదివారం - తె॥జా 3గం.లకు నంబూరు ఆశ్రమానికి చేరుకున్నారు. పావులూరులో శ్రీ అవధూతేంద్ర నిలయము కాశీవనాశ్రమ శాఖలో పంచాహ్నికముగ శ్రీఅవధూతేంద్రస్వామివారి ఆరాధనలు సంకీర్తనతో ప్రారంభించారు. సా॥ 6-30ని॥ నుండి రాత్రి 8గం. వరకు ప్రవచన కార్యక్రమము జరిగినది.

14-5-18 సోమవారం, మరియు 15-5-18 మంగళవారం - ఈ రోజులు కూడా పై విధానముగానే కార్యక్రమాలు జరిగినవి. శ్రీమాతాజీ అనారోగ్య కారణముగా నంబూరు ఆశ్రమంలోనే వుండిపోయారు.

16-5-18 బుధవారం - 4వ రోజు మాతాజీగారు పై కార్యక్రమాలకు బయలుదేరి వెళ్ళారు. ఈ రోజు పావులూరు బ్రాంచిని స్థాపించిన శ్రీరామం గారికి సహస్ర చంద్ర దర్శనం 86సంవత్సరాలు భగవన్నామ సంకీర్తనతో జీవిస్తున్నందుకు వారికి విఘ్నేశ్వరపూజతో మొదలుపెట్టి సర్వదేవతలను కలశరూపములతో ఆవాహనము, సద్గురుపూజ, హోమములు, సహస్ర ఛిద్రాభిషేకము శ్రీ కొండూరి రామసుబ్రహ్మణ్య ప్రసాద్‌గారి ఆధ్వర్యమున జరిగినవి. తదుపరి 6-30ని॥ నుండి పండితుల ప్రవచనము, శ్రీ అమ్మ ప్రసంగములు జరిగినవి.

17-5-18 గురువారం - శ్రీఅవధూతేంద్ర స్వామి వారి ఆరాధన ఉ॥ 5-30ని॥ శ్రీసద్గురుపాదపూజ, తీర్థప్రసాద వితరణ జరిగినవి. 10గం. పొలిమేర వీరప్రతాప ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణము నందు శ్రీమాతాజీవారు సామూహికముగా భక్తులందరిచేత శ్రీలలితా అమ్మవారికి కుంకుమతోను, ఆంజనేయస్వామివారికి, సద్గురుదేవునికి పూలతో అక్షతలతో పూజలు జరిపించారు. శ్రీరామంగారికి సహస్ర చంద్ర దర్శన సన్మానము ఎంతో వైభవముగా జరిగినది. అఖండ భక్త సమారాధన కూడా జరిగినది. అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

18-5-18 శుక్రవారం - సంకీర్తన మంగళహారతి, ప్రవచనము జరిగినవి. తీర్థప్రసాద వితరణ జరిగినవి. మాతాజీవారు తిరిగి ఆశ్రమ ప్రధాన కేంద్రము నంబూరునకు ఉ॥ 10గం. చేరుకున్నారు.

20-5-18 శనివారం - శ్రీ సద్గురు చార్‌ధామ్ యాత్ర మధ్యాహ్నం 1-30గం. ఆశ్రమం నుండి బయలుదేరి విజయవాడ మధ్యాహ్నం 2-50ని॥ ఎ.పి. ఎక్స్‌ప్రెస్‌లో శ్రీమాతాజీ కొంతమంది భక్తులతో కలసి యాత్రకు బయలుదేరి వెళ్ళారు.

21-5-18 ఆదివారం - రాత్రి 7-30ని॥ న్యూఢిల్లీ స్టేషన్‌లో అందరి భక్తులతో దిగి సదరన్ ట్రావెల్స్ హోటల్ రూమ్‌లో వున్నారు.

22-5-18 సోమవారం - భక్తులతో సంకీర్తన, సత్సంగముతో వున్నారు. తె.జా 3గం. విజయవాడ నుండి మిగిలిన యాత్ర భక్తులందరూ ట్రైన్‌లో బయలుదేరి

23-5-18 బుధవారం - నాడు యాత్రికులందరూ న్యూఢిల్లీలో దిగి బిర్లా

మందిర్ ప్రక్కన రూమ్స్‌లో దిగి స్నానాలు, అనుష్ఠానాలు చేసుకుని, అల్పాహారము తీసుకున్నారు. శ్రీమాతాజీ 5-30ని।। ఈ రోజు శ్రీ సుగుణప్రసాదమాతాజీ వారి ఆరాధన సందర్భంగా శ్రీసద్గురుదేవుల పాదపూజ, సత్సంగము జరిగినది. అమ్మ మాట్లాడుతూ 'మహాత్ములు ఎక్కడి కక్కడ తమ సర్వవ్యాపకత్వాన్ని మనకు గుర్తింపజేయడం కోసం ఇటువంటి మహదవకాశాన్ని ప్రసాదిస్తున్నారు.అందుకే గురువులు మనలను అనుగ్రహించటానికి ఒక రూపము, ఒక నామముతో లీలను నెరపుతున్నారు. ఆ ఒకే రూపమునకు, నామమునకు బంధింపబడరు. అన్ని రూపములు, నామములు వారివే. ఒకే ఒక శక్తి. అదే గురుశక్తి. అన్ని రూపములలో అవతరించిన మహాత్ములను, వారి లీలలను దృష్టి అంతర్ముఖము చేసి గమనిస్తే, అన్ని లీలలు ఒకే పరమాత్మకు చెందినవని గుర్తిస్తాము. మనం ఈ సాయంత్రం వెళ్ళే చోటు 'అక్షరధామ్' ఒక మహాత్ముల లీలావతారమును చూడబోతున్నాము. గురువులు ఈ సృష్టిలో అల్లాడుతున్న పామర జనులను మంచిమార్గంలో నడిపించ టానికి మనలోనే ఒకరుగా అవతరించారు. అవతరిస్తున్నారు.' ప్రార్థనతో తీర్థప్రసాదములతో కార్యక్రమములు ముగిశాయి.

భక్తులు బస్సులలో దేవాలయాలు చూడటానికి 10గం. వెళ్ళారు. శ్రీ అమ్మ భక్తులతో కలసి సాయంత్రం 4గం. అక్షరధామ్ వెళ్ళి అందరు భక్తులతో కలసి అక్కడ స్వామి నారాయణ ఆలయమును దర్శించారు. రాత్రి 9గం. తిరిగి భక్తులు నివాసమునకు చేరారు.బస్సులలో రాత్రి 12-30ని।। బయలుదేరి 24-5-18 గురువారం నాడు హరిద్వార్‌కి 6-30ని।। చేరారు. శ్రీమాతాజీవారు తమతో తీసుకువెళ్ళిన ఆశ్రమ పెద్దలను తిరిగి కొంతమంది ఫ్లైట్‌లోను, ట్రైన్‌లోను పంపించి, వారు ఢిల్లీ నుండి బయలుదేరి హరిద్వార్‌కు సా।।5గం. చేరారు. హరిద్వార్ గంగమ్మతల్లి పుట్టినరోజు విశేషం. సా।।6-30ని।। గోవింద ఘాట్‌లో ప్రార్థన, గంగావతరణ గూర్చి శ్రీనివాస రామానుజదాస్ గారిచే ప్రవచనము, 'శ్రీ మాతాజీ వారి ఆశీర్వచన ప్రసంగము, గంగహారతులు దర్శించి, హారతులిచ్చి, భక్తులందరితో గంగ ఒడిలో స్నానమాచరించి, శ్రీ గురుపాదుకలను అభిషేకించుకుని, నమస్కారములతో ఎవరి నివాసములకు వారు చేరుకున్నారు.

25-5-18 శుక్రవారం - ఉ॥ 9గం. హరిద్వార్ నుండి బయలుదేరి బార్కోట రాత్రి 8గం. చేరినారు.

26-5-18 శనివారం - భక్తులు ప్రాతఃకాలం 5గం. బార్కోట నుండి బయలుదేరి సీతాచెట్టి చేరి నడకతోనూ, గుర్రాలమీద, డోలీలమీద, యమున సన్నిధి చేరి స్నానములు, దర్శనములు చేసుకుని తిరిగి బార్ కోట రాత్రి 8గం. చేరుకున్నారు. ఈ యాత్ర చార్ధామ్లో మొదటిదైన యమనోత్రి పూర్తి చేసినారు.

27-5-18 ఆదివారం - బార్కోట నుండి ఉదయం 9గం. బయలుదేరి ఉత్తరకాశి మధ్యాహ్నం 1-30ని॥ చేరి, ఇక్కడ శక్తి విశ్వేశ్వర స్వామిని దర్శించి, హరి ఓమ్ హొటల్లో బస చేసినారు. సా॥ 6గం. శ్రీనివాస రామానుజదాస వారిచే ప్రవచనము శ్రీమాతాజీవారి బోధ, ప్రార్థన, చాలీసా పారాయణ జరిగినవి.

28-5-18 సోమవారం - ప్రాతఃకాలము శ్రీ మాతాజీవారు 3గం. అనుష్ఠానము, పూజ పూర్తిచేసి, భక్తులందరికీ తీర్థప్రసాదములిచ్చారు. అందరూ 5-30ని॥కు ఉత్తరకాశీ నుండి బయలుదేరి గంగోత్రి చేరారు. భక్తులందరూ పవిత్ర గంగానదిలో స్నానం చేసి, ప్రత్యక్ష గంగామాతను దర్శించి తిరిగి రాత్రి 7-30ని॥ ఉత్తరకాశీలోని హరిఓమ్ హొటల్కు చేరారు.

29-5-18 మంగళవారం - ప్రాతఃకాలం 4-30ని॥ అధిక జ్యేష్ఠ పూర్ణిమ అని శ్రీసద్గురుపాదపూజ, తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. 6-30ని॥ అందరూ ఉత్తరకాశీ నుండి బయలుదేరి సీతాపూర్ రాత్రి 8-30ని॥లకు హొటల్ న్యూదేవలోక్ లో బస చేసినారు.

30-5-18 బుధవారం - ప్రాతఃకాల అనుష్ఠానం పూర్తిచేసి, శ్రీమాతాజీ భక్తులందరికీ తీర్థ ప్రసాదాలిచ్చారు. ఉదయం 6-30ని॥ భక్తులంతా గౌరీకుండ్ బయలుదేరి కొంతమంది నడకతో, మరి కొంతమంది గుర్రాలమీద, డోలీల మీద, హెలికాప్టర్ మీద కేదార్ క్షేత్రం చేరుకుని, ద్వాదశ జ్యోతిర్లింగాలలోని ఒకటైన కేదారేశ్వరుని దర్శనం చేసుకుని కొందరు తిరిగి సీతాపూర్కి చేరుకున్నారు. కొందరు భక్తులు ఆ రాత్రికి అక్కడే వున్నారు.

31-5-18 గురువారం - తెల్లవారుజామున కేదారస్వామి అభిషేకము, హారతులు దర్శించి, తిరిగి భక్తులంతా అంచలంచలుగా సీతాపూర్‌కి చేరుకున్నారు. మధ్యాహ్నం 3-30ని॥లకు బయలుదేరి15కి.మీ దూరంలో వున్న 'త్రియుగినారాయణ'కు కార్లలో వెళ్ళి దర్శనం చేసుకుని, తిరిగి సాయంత్రం 6-30ని॥ వచ్చారు. మూడు యుగాల నుండి వెలుగుతున్న అఖండ దీపము, హోమగుండము. ఇక్కడ అదితికి వామనుడు వుదయించిన చోటు, బలిచక్రవర్తిని భూమిలోకి పాతాళానికి పంపిన స్థలము, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణము జరిగిన చోటు, బ్రహ్మ గుండము, రుద్రగుండము (స్నానములు చేయవచ్చు), విష్ణుగుండము (నీళ్ళు ప్రోక్షణ చేసుకోవాలి), సరస్వతీ గుండము (ఇక్కడ పెద్దలకు పిండ ప్రదానము చేస్తారు.) లోపల శ్రీమన్నారాయణ మూర్తి, పార్వతీ పరమేశ్వరులు, ఆంజనేయస్వామి, అఖండదీపము, గర్భగుడిలో ప్రకాశిస్తున్నారు. యంత్రాలయములో పెద్ద హోమగుండము 360రోజులూ హవనం జరుగుతూనే వుంటుందట. అక్కడ ప్రాంతమంతా కొంత రాళ్ళను తొలగిస్తే క్రింద అంతా నీరు వున్నదట. అంటే శ్రీమన్నారాయణ మూర్తి ఆ నీటిలో శేషతల్పగతుడై వున్నాడని పూర్వ చరిత్రను పేర్కొన్నారు.

మామిడిపండు దేవునకు నివేదన చేయవచ్చు, మహాత్ములకు అర్పణ చేయవచ్చు, లేదా మరి దేనికైనా వుపయోగించుకోవచ్చు. కాని కాకి దానిని ఒక్కసారి ముక్కుతో పొడిస్తే, అది ఎందుకూ పనికిరాకుండా పోతుంది. ఇహ దానిని దేవునికిగాని, సత్పురుషులకు గాని అర్పించటానికి వీలుగాదు. దానిని ఎవరూ తినరు.

అలాగే ప్రాపంచిక తృష్ణలచే హృదయము కలుషితముగాక, పవిత్రముగా వున్నప్పుడే (అంటే బాల్యములోనే) బాలబాలికలను భగవత్సేవకు అంకితం చేయవలెను. ఒక్కసారి విషయవాంఛలు మనస్సులోకి చొచ్చుకుని, ఇంద్రియలోలత్వమనే పెనుభూతం తన విషయఛాయలతో కప్పివేసినదా, వారిని మరల ధర్మమార్గములో మరల్చుట దుర్లభమవుతుంది. కష్టసాధ్యమవుతుంది.

- శ్రీరామకృష్ణ పరమహంస

# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి)

## శిఖిధ్వజుని కథ

- సుషుమ్నా ప్రసాద

'ఓ రామచంద్రా! మీ వంశానికి మూలపురుషుడై, ప్రసిద్ధి చెందిన యిక్ష్వాకు మహారాజెలా ముక్తిని పొందాడో తెలుసుకో.

"పూర్వకాలమున, యిక్ష్వాకు మహారాజు రాజ్యపాలన చేసేటప్పుడు తాను యేకాంతముగ వున్నప్పుడు కొన్ని గంటలు, మానవాళి స్థితిని గురించి, ధ్యాన నిమగ్నుడయేవాడు, నశింపుకు, వ్యాధికి, మరణానికి, విచారానికి, ఆనందానికి, బాధకు, అలాగే యీ మర్త్యలోకములో మానవాళి యెన్ని తప్పిదాలకు లోనౌతారో, వాటిని గురించి తీవ్రంగా ఆలోచించాడు. ఈ ఆలోచనలపై అతని మనసు చాలా సేపు నిమగ్నమయింది, కాని పరిష్కారాన్ని కనుగొన లేకపోయాడు.



ఆయన బ్రహ్మ లోకములో తననివాసము నుండి వచ్చిన మనువు దగ్గరకు ముందు వెళ్లి ఆయనకు సాష్టాంగ ప్రణామము చేసి, యిలా అన్నాడు. "దయామయుడైన వో ప్రభూ! నేను సంసార బాధల నుండి యెలా విముక్తి పొందుతాను? నా నిజమైన ఆత్మ స్వభావమేమిటి? నేను అమరత్వము లేక అవధులు లేని స్థితినెలా పొందాలి? ఈ విశ్వమునకు మూలమేమిటి? దాని ఆకారమేమిటి? అది యెప్పుడు, యేవిధంగా వుధ్భవించింది, సృష్టిని గురించిన సందేహాలు, తప్పుడు అభిప్రాయముల నుండి యెలా విముక్తుడను కాగలను? ఈ ప్రపంచము నుండి నేనెలా బయటపడతాను?.

మనువిలా సమాధానము చెప్పాడు "నీవు చూసేవన్నీ వాస్తవము కాదు. అనేకంగా గోచరించే యీ విశ్వాలకు నిజంగా వునికి లేదు. అవి కేవలము కల్పన మాత్రమే. అవి మేఘాల్లోని భవనాలను గుర్తుచేస్తాయి. అవి ఎడారిలోని యెండ మావుల్లోని నీటిలా కేవలము భ్రమ. మనసు కూడ వునికి లేనిది, అవాస్తవమైనది, ఆత్మ లేక బ్రహ్మము మనసుకు, యింద్రియాలకతీతమైనది. అది నశింపబడేదికాదు. ఆకాశంలా అవధులు లేనిది, గాలికంటే సూక్ష్మమైనది, ఎప్పుడూ వునికి గలది. అదొక్కటే వాస్తవము, చర్మచక్షువులకు గోచరించే వస్తువులన్నీ, ఆత్మయనే అద్దంలో గోచరించే ప్రతిబింబాల్లాంటివి. కొన్ని శక్తులు లేక బ్రహ్మ యొక్క సహజ శక్తులు కూడలి ప్రకాశవంతమైన ప్రపంచముల రూపం దాల్చింది.

కొన్ని శక్తులు జీవరాశి రూపం ధరించాయి కొన్ని శక్తులు దేవలోక రూపం దాల్చాయి, అసలు బంధము లేదు, బంధమే లేనప్పుడు, బంధవిముక్తి యెక్కడిది; సముద్రములోని నీరెలా అలలు,  బుడగలు, నురగగా గోచరిస్తుందో, అలాగే బ్రహ్మము కూడ వివిధమైన వస్తువులతో, అంతులేని వైవిధ్యంతో కూడిన ప్రపంచములా ప్రకాశిస్తుంది. ద్వైతరహితమైన బ్రహ్మము తప్ప, మరొకటంటూ లేదు. బ్రహ్మమొక్కటే సత్యము, నిత్యము. అందువల్ల 'ఓ యిక్ష్వాకు రాజా, నీవు బంధము, స్వేచ్ఛను గురించిన ఆలోచనలను వదలిపెట్టు, నీవన్ని రకముల భయాలకు స్వస్తి చెప్పు. శిలంత దృఢంగా కదలించటానికి వీలుకాని శిలలా వర్థిల్లుదువుగాక!

ఒక వ్యక్తి తన సంకల్పాలతో లేక ఆలోచనలతో, అనుబంధమేర్పరుచుకొంటే, అతను జీవాత్మగా మారుతాడు, ఎలాగంటే సముద్రపు నీరు అలలు లేక నురగగా మారినట్లు, పరమాత్మయే, జీవాత్మగా, పరిగణించబడుతున్నది. అతనప్పుడు జనన, మరణములనే చక్రములో, గిరగిరా తిరుగుతుంటాడు, బాధలు, సౌఖ్యాలు మనసు యొక్క లక్షణాలు కాని, ఆత్మ లక్షణాలుకావు.

జీవులకు పూర్వజన్మ వాసనలుంటాయి. వారు మంచి పనులు, చెడ్డపనులు చేసి, వాటి ఫలితాన్ని సంతోషము, బాధల రూపాల్లో అనుభవిస్తారు. అదృశ్యంగా వుండే రాహువు చంద్రగ్రహణమప్పుడదృశ్యమైనట్లు, ఆత్మ యొక్క ప్రభావముతో పని చేసే మనసు ఆనందము, బాధల రూపంలో దృశ్యమవుతుంది. అమరమైన ఆత్మ మనకు ఆత్మ జ్ఞానమునకు సంబంధించినా, శాస్త్రముల వలన, తత్త్వోపదేశము ద్వారా లభించదు, అది తన యొక్క అతీంద్రియ శక్తి, మేధస్సు వలనే గుర్తింపబడుతుంది.

"ఎలాగైతే ప్రయాణీకులు యేవస్తువు లేక ప్రదేశమునకనుబంధము లేక ప్రయాణించునట్లు, నీవు నీ శరీరమును యింద్రియములను పట్టించుకోకూడదు. నీ శరీరాన్ని కాని, యింద్రియములను గాని హింసించ కూడదు, నీ శరీరాన్ని యింద్రియాలను ప్రేమించవద్దు. ద్వేషించవద్దు. శరీరమునకు, యింద్రియములకు, విషయాలను విముఖతగా వుండు. ఈ శరీరము యింద్రియాల కర్మ యొక్క ఫలితము. వాటిని నీవు వదలివేయలేవు, అవి తప్పనిసరిగా వునికి కలిగి వుంటాయి. విషయాల పట్ల ఆరాటాన్ని వదలివేసి, ప్రశాంతతను పొంది బ్రహ్మమైపోవాలి.

-సశేషం

# సృష్టి - మాయు

- గాలి జగదీష్

భగనంతుడు అనంతుడు. అనగా ఆయన సర్వకాలములలో, సర్వత్ర అంటే అన్ని ప్రదేశములలో, అన్ని రూపాలలో, అన్ని వస్తువులలో, అన్ని శక్తులలో సూక్ష్మముగాను, అఖండముగాను, సర్వవ్యాపకుడై యున్నాడు. ఆయన చైతన్య రూపంలో ఉండి వాటి వృద్ధికి తోడ్పడుతుంటాడు. కాని ఆయన చైతన్యంగా వుంటూ సృష్టి, స్థితి, లయ కార్యములను నిర్వహిస్తూ ఉంటాడు.

భగవంతుడే ఈ ప్రకృతిని సృష్టించాడు. సమస్త జీవరాసులు ఈ ప్రకృతిపై ఆధారపడి వున్నాయి. జీవుడు ప్రకృతి ఆధీనంలో వుంటే, భగవంతుడు ఈ ప్రకృతినే తన ఆధీనంలో వుంచుకుంటాడు. జీవుడు తన స్వరూపాన్ని తెలిసుకోనంత కాలమూ ఇలా ఆధీనుడై వుంటాడు. జీవుడు తన స్వరూపాన్ని తెలుసుకొన్న వెంటనే తాను పరమాత్మ స్వరూపుడు అవుతాడు.

ఆ విధంగా తన స్వరూపాన్ని సాక్షాత్కారం చేసుకున్న జీవుడు, ఆ సిద్ధ సాధకుడు, తన స్వరూపాన్ని అవగతం చేసుకున్న అతడు తనను తాను బ్రహ్మ స్వరూపంగా తెలుసుకుంటాడు. ఆ చైతన్యం బ్రహ్మగా సృష్టిని చేపట్టి, విష్ణువుగా పాలన నిర్వహిస్తే, శివునిగా ప్రళయము చేపట్టిన చైతన్యం తానే అని అతడు అనుభూతి చెందగలడు. సృష్టి స్థితి, లయములు తరువాత కూడా నాకు వినాశము లేదని అతడు తెలుసుకుంటాడు. అతడు కూడా వాటి ఆకృతిని పొందుతాడు.

మనుష్యులను భగవంతుడు సృష్టించిన ఈ ప్రపంచం నుండి అనుభవం నేర్చుకోమన్నాడు. ప్రపంచ వ్యవహారాలలో ఉంటూనే పరమాత్మ యొక్క అమృతాన్ని సేవించి తృప్తి చెందాలి. ఈ సృష్టించిన ప్రపంచం నుండి మనుష్యులు సుఖమును గ్రహించి, అనుభవము పొందాలిగాని, ప్రాపంచిక వస్తువుల ఆసక్తితో కామ, క్రోధ, లోభ, మోహ, మద, అహంకార మనే బురదలో మునిగి జీవితము నాశనము చేసుకోగూడదు.

ఈశ్వరుని తెలుసుకున్న మహాపురుషులు, పరమార్థ దృష్టితో చూస్తే అభిన్నముగా వ్యవహరిస్తూ, ప్రపంచ వ్యవహారాములలో ఉదాసీనతను వహిస్తారు.

రామాయణంలో శ్రీరాముడు సీతాదేవికోసం లంకపై దాడిచేసి రావణుని సంహరించి, సీతాదేవిని విముక్తి గావించుతాడు. సీతాదేవిపై ఆయనకు ఎంతో ప్రేమ అభిమానము, కాని సీతాదేవిని వెంటనే స్వీకరించడానికి ఇష్టపడలేదు. ఎందుకంటె ఒక సంవత్సరం రావణుని లంకలో వుంచడం చేత ఆమెపై అనురాగం వుండి కూడా, వ్యవహారంలో ఆమెను అంగీకరించలేక పోయాడు. అగ్నిలో ప్రవేశించి, ఆమె పాతివ్రత్యమును, సౌశీల్యం అగ్నిదేవుని ఆదేశము ప్రకారం అనుగ్రహించాడు. పరమార్థ దృష్టిలో ఆమెపై ప్రేమయున్న రాముడు ప్రపంచ వ్యవహార దృష్టితో అనుసరించవలసి వచ్చింది.

ఒక తల్లికి నలుగురు బిడ్డలు వున్నారనుకోండి, ఒకడికి కిచిడి చేసి పెడుతుంది. రెండవ వాడు పొలము సాగుచేయటానికి వెడుతుంటే వాడికి రొట్టె ఉల్లిపాయ పెడుతుంది. మూడవవాడు పరీక్షకు హాజరవుతుంటే వాడికి పూరీలు, పాలు ఇస్తుంది. నాలుగవాడికి కిచిడి, పూరీలు, రొట్టెలు, ఇవేమీ పెట్టదు. ఎందుకంటే వాడి ఆరోగ్యం సరిగా లేదు. అతనికి ఉపవాసం కావాలి. లేకపోతే ఇంకా జబ్బు పడతాడు. అన్నం అడిగితే కొడతానంటుంది. అదేవిధంగా భగవంతుడు కూడా దేవతలు, దైత్యులు, పశు పక్ష్యాదులన్నింటి పట్లా ఒక రకమైన ప్రేమను కలిగి వుంటాడు. కానీ వారి వారి మంచికోసం ప్రకృతి వ్యవహారంలో ఈ భిన్నత్వం అనేది వుంటుంది.

అర్జునుడు యుద్ధం చేయడానికి రణరంగంలో ప్రవేశించి నప్పుడు బంధువులను చూసి వారిపై గల ప్రేమతో, మాయ ఆవరించి మోహానికి పరవశుడైనాడు. తన కర్తవ్యాన్ని విస్మరించాడు. శ్రీకృషుని ఆజ్ఞపై ధర్మమును స్థాపించడానికి యుద్ధం చేయమంటే మాయ ఆవరించి బంధువులను చూసి మోహానికి వశుడయ్యాడు. గీతోపదేశం ద్వారా మోహవిముక్తుడయ్యాడు. అలాగే మానవుడు ధర్మాన్ని ఆచరించకుండా మాయలోపడి బాంధవ్యాలవల్ల కష్టాల పాలవుతున్నాడు. ప్రేమతో ఉండమంటే మాయలోపడి, మోహం వల్ల దుర్గతిని పొందుతున్నాడు. ప్రకృతిలో ఆనందంగా జీవించమంటే, మాయలోపడి భక్తికి దూరమైపోతున్నాడు.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**జూలై 2018**

08 ఆది - శ్రీగురుదశమి, సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

11బుధ - మాస శివరాత్రి , పావులూరు శాఖలో ఏకాహం.

13 శుక్ర - అమావాస్య

17 మంగ - దక్షిణాయన ప్రారంభం

23 సోమ - తొలి ఏకాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

27 శుక్ర - ఆషాఢ గురు పౌర్ణమి, సంపూర్ణ చంద్ర గ్రహణం, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన, చాతుర్మాస్య దీక్షా ప్రారంభం.

ఆగస్ట్ 2018

06 సోమ - శ్రీగురుదశమి, సత్సంగం, శ్రీ సద్గురు పాదపూజ

10 శుక్ర - మాస శివరాత్రి, పావులూరులో ఏకాహం

11 శని - అమావాస్య

14 మంగ - శ్రావణ శుద్ధ తదియ - సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ.

24 శుక్ర - వరలక్ష్మీ వ్రతము.

26 ఆది - రాఖీ పూర్ణిమ, శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా జులై 2018, ఆగష్టు 2018, మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

జులై 2018: AS 3728, 4763, 5916, 6405, 6554, 6728, 6730, 6867, 6973, 7135,
AS 7185, 7328, 7329, 7399, 7487, 7488, 7496, 7497, 7498, 7499,
AS 7500, 7501,7502, 7503, 7505, 7506, 7507, 7508, 7509, 7510,
AS 7512, 7513, 7515.

ఆగష్టు2018: AS 5524, 5641, 5644, 7518, 7519, 7520, 7521, 7522, 7523, 7524,
LM 4116, LM 4197, LM 4198

మేనేజరు

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

ఒకనాటి భక్తసమావేశంలో ప్రొఫెసర్ రావుగారు శ్రీసద్గురు దేవులను ప్రశ్నిస్తూ 'శ్రీ కృష్ణ భగవానుని తత్త్వాన్ని, లీలలను గురించిన కవుల వర్ణనలు అంత నమ్మశక్యంగా లేవు. ఎందువల్లనంటే శ్రీకృష్ణుడు జన్మించగానే, ఆయన్ని ఒక తట్టలో పెట్టుకుని, ఆతట్టను తన శిరస్సుపై వుంచి వసుదేవుడు వ్రేపల్లెకు బయలుదేరి వెడుతూ యమునా నదిని దాటవలసి వచ్చింది. శ్రీకృష్ణపరమాత్మ స్పర్శకోసం ఆ నది, వుప్పొంగి పోయింది. అయినప్పటికీ వసుదేవుని ప్రయాణానికి అంతరాయం కలుగకుండా ఆ నది ఆయనకు దారినిచ్చింది. యమునానదిని దాటి వ్రేపల్లెకు చేరేలోపుగా ఆ దారి పొడుగునా వున్న చెట్లు, లతలు, ఆనందంతో ఆభగవానుని స్పర్శకోసం చిగుర్చాయి. అంతేకాదు గాలి ఉప్పొంగిపోయి చల్లని పిల్లవాయువులు వీచాయి. ఆ దారి పొడుగునా వృక్షాలన్నీ చిగుర్చి పుష్పించి, ఆయనకు స్వాగతం పలికాయి. ప్రకృతి అంతా భగవానుని దర్శనం, స్పర్శకోసం అంత ఆవేదన చెందుతుంటే ఆయన చేతిలోనే వున్న పిల్లనగ్రోవి లేక మురళి ఏ మాత్రం స్పందించినట్లుగా లేదు. అందువలన ప్రకృతి యొక్క స్పందన అంతా కేవలం కవుల వర్ణనగా గోచరిస్తోంది. అంతేగాని యదార్ధమైన విషయంగా, నమ్మశక్యంగా లేదు. కవుల వర్ణనే యదార్థమైతే పిల్లనగ్రోవి కూడా ప్రకృతి పొందిన ఆనందంలో భాగంగా స్పందించి, చిగురించాలి కదా!' అని శ్రీసద్గురుదేవులను రావుగారు ప్రశ్నించారు.



దానికి శ్రీగురుదేవులు సమాధానం చెబుతూ "మీరు అన్యథా భావించనంటే మిమ్మల్ని నేను ఒక్క ప్రశ్న వేస్తాను. దానికి సమాధానం చెప్పండి. మీకు నశ్యం పీల్చే అలవాటు బాగా వున్నది. కారణం ఏదైనా మీరు నా సమక్షంలో నశ్యం పీల్చరు. సత్సంగ సమావేశములో, తత్త్వ బోధలో లగ్నమయిన మనస్సు విషయచింతనకి, విషయాదులకి తలవంచక పోవటమే దానికి కారణమని నేను భావిస్తున్నాను. దీనిని మీరు కాదనగలరా?" అని ప్రశ్నించారు. దానికి రావుగారు సమాధానం చెప్పలేకపోయారు. తిరిగి సద్గురుదేవులు మాట్లాడుతూ "మీ మౌనమే నా భావనకి ఆమోదముద్ర వేసినట్లు అని నేను భావిస్తున్నాను. ఎవరైనా

సరే భగవంతుని సన్నిధి, స్పర్శ దొరికేవరకే ఆవేదన చెందుతారు. అది లభించిన తరువాత సర్వమూ మరచిపోతారు. అక్కడ మనస్సుకి తావు లేదు. మనస్సు ఆ ఆనందంలో లయించిపోతుంది. దాని ప్రత్యేకతను అది కోల్పోతుంది. మనసు యొక్క ఉనికికి తావు వుండదు.

అయితే మురళి శ్రీకృష్ణభగవానుని చేరిపోయింది. ఆయన హస్తంలోనే వుంది. అందువలన అది అంకురించదు. అది ఆయనలో లీనమైపోయింది. నది సాగరాన్ని చేరిన తరువాత తన ఉనికిని కోల్పోతుంది. అది సాగర రూపాన్ని దాలుస్తుంది. సాగరంలో లీనమైన నదిని గుర్తించగలిగినవారెవరైనా వున్నారా?

భగవానుని చేరుకున్నవారెవరికీ ఇక జన్మలేదు. అందులనే శ్రీ కృష్ణ భగవానుని చేరుకున్న మురళి శాశ్వతానంద స్థితిలో వున్నది. దానికి ఇక ప్రత్యేకమైన స్పందన లేదు. భగవానుని చేరుకునే వరకే పునరపి జననం, పునరపి మరణం. అంతే కాదు. ఇప్పుడు మీరు నా సన్నిధిని వదలి బయటకు వెళ్ళిన మరుక్షణం మీ ప్రాపంచిక వాసనలను వదలిపెట్టగలుగుతారా? మీ స్థితి బాహ్య ప్రపంచంలో యధావిధిగానే వుంటుంది కదా రావుగారూ! అలాగే ప్రకృతి కూడా శ్రీకృష్ణపరమాత్ముని సన్నిధిలో స్పందన చెందినది. కాని ఆయనతోనే కూడి వున్న పిల్లనగ్రోవి స్థితి దానికి భిన్నం కదా!" అన్నారు శ్రీగురుదేవులు.

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

జూలై 2018

08 ఆదివారం - శ్రీగురుదశమి, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ

23 సోమవారం - తొలి ఏకాదశి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

27 శుక్రవారం - (ఆషాఢ) శ్రీ గురు పౌర్ణమి, ఉదయం 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

ఆగస్ట్ 2018

06 సోమవారం - శ్రీ గురు దశమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాదపూజ.

26 ఆదివారం - రాఖీ పౌర్ణమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

## శుభాభినందనలతో ...


# Grand

RADIATORS

**AN ISO 9001:2008 CERTIFIED COMPANY**

Manufactures of Radiators (Automobile and Industrial), Oil Coolers, Air Coolers, After Coolers, Inter Coolers, Finned Tube Coolers, Shell and Tube Heat Exchngers,Tube Bundles,Condernsers,Cooling Coils,All Pre-Heaters, Large After Coolers and Mechanically Bonded Radiators









# GRAND RADIATORS

PLOT NO 131, BLOCK – D, AUTONAGAR,
VISAKHAPATNM -530012 ,AP, INDIA
TELPHONE: 0891-2517706, 2564538, FAX NO. 0891-2513660, 2502640
E-mail: grandradiator@yahoo.in Website: www.grandradiators.com

# సుఖంలో రకములు

- పాలూరి కాళీప్రసాద్

మనం అనుభవించే సుఖాలు మూడు రకాలని భగవద్గీతలో 18వ అధ్యాయం 37 నుంచి 39వ శ్లోకం దాకా చెప్పబడింది.

సాత్విక సుఖం -

**యత్తదగ్రే విషమివ పరిణామే అమృతోపమమ్ ।**
**తత్సుఖం సాత్వికం ప్రోక్తం ఆత్మబుద్ధి ప్రసాదజమ్ ॥**

మన బుద్ధిని ఆత్మయందు వుంచి, ప్రసన్నమైన మనస్సుతో చేసే సత్కర్మలు ఆచరించబడేటప్పుడు కష్టంగా తోచినా, వాటి ఫలం మాత్రం మనకు శాశ్వతమైన సుఖాన్ని ప్రసాదిస్తుంది. అందుకే ఇట్టి సుఖాన్ని సాత్విక సుఖం అంటారు. ఉదాహరణకు మనకు తెల్లవారుజామున లేచి ధ్యానం చేసుకోవాలన్నా, ఉదయాన్నే స్నానం చేసి పూజ చేసుకోవాలన్నా, ప్రతిరోజూ దేవాలయానికి వెళ్ళాలన్నా, మనకున్న దాంట్లో కొంత దానం చేయాలన్నా కష్టంగానే వుంటుంది. కానీ ఇష్టపడి ఈ సత్కర్మలను చేయటం ద్వారా మనకు లభించే సుఖం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది. మనకు అమృతత్వాన్ని ప్రసాదిస్తుంది.

రాజస సుఖం -

**విషయేంద్రియ సంయోగాత్ యత్తదగ్రే అమృతోపమమ్ ।**
**పరిణామేవ విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥**

మనం ఇంద్రియాలను విషయాదుల వెంట పరుగులు పెట్టించి వాటి ద్వారా మనం పొందే సుఖం, ముందు అమృతప్రాయంగానే కనిపిస్తుంది. కానీ అది ఒక పరిమితికి మించి అనుభవిస్తే విషతుల్యం అవుతుంది. దీనికి శ్రీగురుదేవులు చక్కటి ఉదాహరణ చెప్పేవారు - 'నీకు గారెలు ఇష్టం అనుకో. ఒక పరిమితికి లోబడి తింటే బాగానే వుంటుంది. అదే చాలా ఇష్టం కదా అని ఒక నక్షత్రమాల (27) లాగించావనుకో ముందు కడుపులో ఉరుములు, మెరుపులు మొదలవుతాయి. తరువాత కుండ పోతగా వర్షం పడుతుంది. ఇంటివారు ఘొల్లుమంటారు. డాక్టరు సంచీ ఘల్లుమంటుంది' అనేవారు.

తామస సుఖం -

**యదగ్రేచానుబంధేచ సుఖం మోహన మాత్మనః ।**
**నిద్రాలస్య ప్రమాదోత్థం తత్తామస ముదాహృతమ్ ॥**

నిద్ర, సోమరితనం, ప్రమాదము (మనం చేసే పనులలో, ఆలోచనలలో జాగరూకత లేకుండా, మనం ఏమి చేస్తున్నామో మనకే తెలియకుండా వుండటాన్ని ఆధ్యాత్మిక పరిభాషలో ప్రమాదం అంటారు) వలన అనుభవించేటప్పుడు, ఆ తరువాత కూడా విషతుల్యం అయినప్పటికీ, అమృతమయమని మనను భ్రమింపజేసే సుఖం తామస సుఖమని చెప్పబడింది.

ఈ తామస సుఖానికి కూడా శ్రీ గురుదేవులు రెండు చక్కని ఉదాహరణలు చెప్పేవారు. ఒంటె ముళ్ళకంపను తింటుంది. అలాగే కుక్క ఎండిపోయిన ఎముకను కొరుకుతూ వుంటుంది. ఈ రెండు ఉదాహరణ లలో కూడా వాటికి తినే పదార్థం నుండి వచ్చే సారము ఏదీ లేదు. కానీ ఆ ముళ్ళు/ఎముక వాటి నోటిలో గ్రుచ్చుకొని వాటి రక్తం కారుతూ వుంటే ఆ రక్తం ఆ ముళ్ళకంప/ఎముక నుండే వస్తోందన్న భ్రమలో అవి వాటిని తింటూ వుంటాయి. ఇక్కడ తినేటప్పుడు కానీ, ఆ తరువాత కానీ వాటికి ఏ మాత్రం సుఖం లభించటం లేదు సరికదా అవి దుఃఖాన్నే పొందుతున్నాయి. కానీ ఏదో సుఖాన్ని పొందుతున్నామనే భ్రమలోనే వుంటున్నాయి.

## గురుభక్తి

"పెరుమాళ్ళు వస్తున్నారు. త్వరగా రా!" అంటూ శ్రీరామానుజ స్వామివారు పరవశుడై ఊరేగింపును తిలకిస్తూ తన శిష్యుణ్ణి పిలుస్తున్నారు.

కంచిలో ఒక బ్రహ్మోత్సవం నాడు శ్రీ వరదరాజ స్వామిని తూర్య నాదముతోను, మదపుటేనుగు మీద పురవీధుల్లో ఊరేగిస్తున్నారు. భక్త ప్రవాహం వెన్నంటి వస్తోంది. ఒకటికి రెండుసార్లు పిలిచినా శిష్యుడు రాకపోవటంతో శ్రీరామానుజ స్వామి – "నిన్ను కాదురా పిలిచేది? స్వామి ఊరేగుతూ వస్తున్నారు. బ్రహ్మానందంగా ఉంది. రా, త్వరగా బయటకు! " అంటూ ఆగ్రహంగా పిలిచారు రామానుజ స్వామి.

అంత ఆగ్రహంతోనూ లోపలి నుండి జవాబు వచ్చింది.

"నీ స్వామిని నువ్వు చూసుకో! నా స్వామికి నేను పాలు కాస్తున్నాను." శ్రీ రామానుజ స్వామి కనుల నుండి ఆనంద భాష్పాలు రాలాయి!!

# అణిమాద్యష్ట సిద్ధులు

- పరాశర ప్రసాద్

అష్టసిద్ధులు 8. అవి.. 1. అణిమము, 2. మహిమము, 3. గరిమము, 4. లఘిమము, 5. ప్రాప్తి, 6. ప్రాకామ్యము, 7. ఈశిత్వము, 8. వశిత్వము.

పరమాణువు కంటే సూక్ష్మమై అణుప్రమాణములైన ప్రాణుల యందు పరమాణు ప్రమాణమై వుండటమే అణిమము. మహత్తు కంటే గొప్పగా అంటే బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివ విరాట్పురుషుల కన్నా పెద్దవాడై వుండటమే మహిమము. మనము మన ఊహకి తెలిసిన భారము కన్నా, బ్రహ్మాద్యండముల కన్నా భారమై వుండటమే గరిమము. ఎంతటి పరిమాణము కలిగియున్ననూ దూదియొక్క కణము కన్నా తేలికగా యుండటమే లఘిమము.

సూర్య చంద్రాదుల సహితము అనాయాసముగా తాను ఇష్టపడిన దానిని లభింపజేసుకొనుటయే ప్రాప్తి. తాను కోరిన విధముగా లేక తలచిన విధంగా సిద్ధింప జేసుకొనుటయే ప్రాకామ్యము. సూర్య చంద్ర మహేంద్రాది దేవతలను సకల జీవకోటిని వశము చేసుకుని తన మహిమలకు ప్రతినిధిగా శాసించగలగటమే ఈశిత్వము. చరాచర జగత్తులో సమస్త జీవకోటిని తన ఆజ్ఞకు లోబడి వశము చేసికొనుటయే వశిత్వము.

సద్గురుదేవులు అణిమాద్యష్ట సిద్ధుల గురించి ప్రస్తావిస్తూ "సిద్ధులను పొందవచ్చు. వాటి ప్రదర్శన ద్వారా ప్రజలు ఆహా! ఓహో! అని మెచ్చుకోవచ్చు. అయితే వాటిని సిద్ధింపజేసుకున్న వ్యక్తిలో అహంకారం జనించి పతనంకాక తప్పదు. అష్టసిద్ధులు జన్మరాహిత్యాన్ని పొందటానికి వుపయోగపడవు. జ్ఞాని ఆస్తి ఏమిటో తెలుసా? అష్టసిద్ధులన్నీ ఆయన ఆధీనంలోనే వుంటాయి. అదే ఆయన ఐశ్వర్యం. కాని జ్ఞాని ఎన్నడూ అష్టసిద్ధులను దుర్వినియోగం చేయడు. అసలు ఆయనకి సంకల్పం అనేది జనిస్తే కదా! వాటిని వినియోగించు కోవటానికి. ఆయన ఆస్తిని ఆయన బిడ్డలకు అందజేస్తాడు. దానిని సద్వినియోగం చేసుకునే బాధ్యత బిడ్డలదే సుమా!

సిద్ధి అంటే ఏమిటో తెలుసా? సత్యమైనది, నిత్యమైనది ఏదో

దానిని సిద్ధింపజేసుకోవటమే. సిద్ధింపజేసుకున్న దానిని వీడక పోవటం. అంతేకాని ఏదో శక్తిని ప్రదర్శించి తాను కోరుకున్నదానిని సిద్ధింప జేసుకోవటం కాదు. సృష్టింపబడినది ఏదైనా నశింపబడేదే సుమా! సిద్ధులు నీలోనే వున్నాయి. సాధన ప్రక్రియ ద్వారా నీలోని సత్యాన్ని గుర్తింప జేయటమే సిద్ధి.

కొంతమంది సాధకులు సద్గురుమూర్తిని ఆశ్రయించి సాధనలో వక్రమ మార్గంలో పయనించి కొన్ని దుష్ట శక్తులను వశం చేసుకుని, వాటి ద్వారా మహత్తులను ప్రదర్శించి ప్రజల ఆహా! ఓహో! లతో సంతృప్తి చెందేవారున్నారు. అటువంటివారంతా వట్టి చేతులతో మట్టి పాలై తిరిగి జన్మకి రాక తప్పదు. అయితే వారికి తిరిగి మానవజన్మ ప్రాప్తిస్తుందని గ్యారెంటీ లేదు. వారు గజ్జి కుక్కగానో, కుంటి నక్కగానో, కొండ చిలువ గానో, లేక మలములో పురుగు గానో జన్మించవచ్చు. వారు తిరిగి సద్గురు మూర్తి పరమానుగ్రహంతో ఎప్పటికైనా జన్మరాహిత్యం పొందవలసినదే. అది ఎప్పుడు ప్రాప్తిస్తుందో ఊహకి అందని విషయం" అన్నారు.



(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

"మనమందరం ఒకే వస్తువుతో రమిస్తున్నా, ఒకే ఉపనిషత్తును ఉపాసన చేస్తున్నా, చెప్పుకోవడానికి, విచారణచేసుకోవడానికి ఇద్దరు కావలసి వస్తోంది. వారే గురు, శిష్యులు. గురు స్థానంలో వున్నా, గురువు శిష్యునిలో తన రూపాన్నే చూస్తాడు. పూర్ణ స్వరూపుడైన, సమర్థుడైన గురువు, తత్త్వాన్ని ప్రబోధిస్తున్నప్పుడు ఏకత్వభావమే కలిగి వుంటారు.

తల్లి కడుపులో వున్నంతసేపూ, తల్లికీ బిడ్డకీ అభేదమే. కానీ ఆ బిడ్డ బయటకు వచ్చి, ప్రేగు తెగేసరికి వారిరువురికీ భిన్నత్వం ఏర్పడుతోంది. అంటే అభిన్నత్వంలో నుంచి భిన్నత్వం ఏర్పడుతున్నది. అది సృష్టి రహస్యం. కానీ గురు శిష్యుల సంబంధం దీనికి విరుద్ధంగా వుంటుంది. దేహాత్మ భావనచే శిష్యునికేర్పడిన భిన్నత్వ భావన తొలగించడానికి, అవ్యయుడు, నిరాకారుడు, అనంతశక్తి స్వరూపుడు అయిన గురుమూర్తి ఒక శరీరంతో వచ్చి, తమ దివ్యబోధచే శిష్యుని అజ్ఞానమును తొలగించి, ఏకాత్మ భావనని అనుభవింపజేస్తారు. ఎప్పుడైతే అధ్యాత్మ విద్యని అభ్యసించటానికి పూనుకున్నామో, అప్పుడు మెల్లమెల్లగా అనేకత్వంతో కూడుకున్న నానాత్వం నుండి ఏకత్వమైన, అభిన్నత్వ భావం మనకు సద్గురుని కృప ద్వారా అనుభూతమవుతుంది. గురు శిష్య సంబంధం, ప్రకృతికి విరుద్ధంగా భిన్నత్వం నుండి అభిన్నత్వానికి తీసుకువెడుతుంది.

శిష్యుడి దృష్టి ఎలా వుంటుందంటే 'నేనుంటేనే ఈ ప్రపంచం వుంది' అని అనుకుంటాడు. ఈ 'నేను' నానాత్వంలోని భావనే. కానీ గురుమూర్తి చెప్పే 'నేను'లో అహంకారం లేదు. కేవలం 'అహమ్' భావన మాత్రమే అక్కడ వుంది. అది తెలుసుకోవడానికి చేసే ఉపాసనే 'ప్రణవో పాసన'. తద్వారా మనస్సు ఏకాకార వృత్తికి వస్తుంది. తనువును మరచి గురుబోధను వినాలి. అక్కడ ఇద్దరు లేరు. ఉన్నది ఒక్కరే. ఈ స్థితినే 'ధ్యాన ప్రక్రియ' అని అనుకోవచ్చు. ఉన్నది రెండయినా అనుభవం మాత్రం ఒక్కటే. గురువులు మనకు అటువంటి అనుభవాన్ని అందిస్తున్నారు. అట్టి ఏకత్వ స్థితికి తీసుకువెళ్ళడానికి, మనకు ధర్మం నేర్పడానికీ ఉపాసనా మార్గంలో తీసుకుని వెళ్ళడానికి, అవిభాజ్యమైన అనంతశక్తి ఒక రూప ధారణ కల్పించుకుని, గురు రూపంలో వచ్చి, అవిద్యోపాధి ధరించిన

శిష్యులను ఉద్ధరిస్తారు. ఇక్కడ మనకి గురువు, శిష్యుడు అనే రెండు ఉపాధులుగా కనిపించినా యదార్థానికి అక్కడ ఏకాత్మ భావనే ప్రకాశిస్తుంది.

ఏ ఉపనిషత్తయినా శాంతి మంత్రంతో మొదలవుతుంది. ఈ శాంతి మంత్రంలో, ఉపదేశించే గురువును, ఉపదేశింపబడే శిష్యుడును వారి ఉపాసన సవ్యంగా జరగాలని, గురుశిష్యులిద్దరినీ రక్షించాలని, ఆ అనంతశక్తికి ప్రార్థన జరుగుతుంది. ఉపనిషద్ మంత్రాలు కేవలం స్వర యుక్తంగా ఉచ్చారణ చేయడమే కాకుండా, ఉపాసనా మార్గంలో, తత్వానుభూతిని అర్థం చేసుకుని, అనుభవించడం ముఖ్యం. ఇదే ఉపనిషద్ ఉపాసన యొక్క యదార్థ భావన. ఇదే జ్ఞాన సదస్సు.

-సశేషం

## హరనేత్రాగ్ని సందగ్ధ కామ సంజీవనౌషధిః

నిత్యం మన ఆధ్యాత్మిక సాధనలో మనలను ముందుకు వెళ్ళకుండా ప్రధానంగా అడ్డుపడేది కామం. ఈ అంతఃశత్రువు వున్నంత కాలమూ మనం ఆ పరమేశ్వరుని చేరుకోలేము. మరి ఆ కామాన్ని మనకు అడ్డు పడకుండా పూర్తిగా దగ్ధం చేయగలది ఆ పరమేశ్వరుని మూడవ నేత్రం ఒక్కటే. అంటే మనలోనే వున్న ఆ పరమేశ్వరుడు మన జ్ఞాననేత్రాన్ని తెరచినప్పుడు మన కామం పూర్తిగా దగ్ధమైపోతుంది. అప్పుడు మనం సాధనలో పురోగమించి, ఆ పరమేశ్వరుని పొందగలము.

అయితే అలా పరమేశ్వరునితో ఏకత్వాన్ని పొందిన మహాత్ములందరూ ఏ కోరికా లేకుండా తాము రమిస్తూ వుండిపోతే మరి ఈ లోకం ఉద్ధరించబడేది ఎలా? వారిలో మళ్ళీ గురువులుగా మారి తాము పొందిన పరమగతిని సమస్త మానవాళిచేతా పొందించాలనే సంకల్పం కలగాలి కదా. ఇక్కడే ప్రకృతి స్వరూపిణి అయిన ఆ జగన్మాత తన అపార కరుణ కురిపిస్తూ ఆ కామాన్ని మళ్ళీ జీవింపజేస్తుంది. అయితే అది ఆత్మజ్ఞానాన్ని పొందిన మహాత్ముల హృదయంలో కావడంతో ఆ కామం ప్రాపంచిక కామంగా కాక, ప్రపంచాన్ని ఉద్ధరించడానికి ఉపయోగపడుతుంది.

-పాలూరి కాళీప్రసాద్

శుభాభినందనలతో ...


VennTech
Manufacturer of
Ventilation System /
Air Handling Equipments
for Marine applications
PRODUCTS :
Blowers
ATU'S
Coolers
Moisture Separaters
Heat Exchangers
PLOT NO: 1-125/17/A, MIE, HAFEEZPET, MIYAPUR, HYDERABAD – 500 049.
MOBILE: 9000410044, TEL : 040 – 64100589, FAX:040-23116650
E-MAIL: VENNTEC@GMAIL.COM

# సమర్థ సద్గురు నాధుని దివ్య చరిత్ర

## బళ్ళారి శాస్త్రిగారితో శ్రీబాబు

- విజయేశ్వరానంద ప్రసాద్

"శ్రీ బాబు మనకందరికి దేహేంద్రియాదులతో కనిపించినా, ఆ ఉపాధికి మాత్రమే పరిమితులు కారు. వారు అంతటా నిండి స్వస్వరూపంతో ప్రకాశిస్తూ, సర్వమునూ ప్రకాశింపజేయు అఖండ జ్యోతి స్వరూపులు; మహాజ్ఞాని; పరమ త్యాగ మూర్తి; వైరాగ్య ఘనులు. జగత్తులో అణువణువునా నిండి ఉన్న ప్రజ్ఞాన పరబ్రహ్మమే వారి నిజ స్వరూపము. అదొక్కటే సత్యమని, నిత్యమని, మిగిలిన జగత్తంతయూ లేకుండానే వున్నట్లు కనిపించే మాయ అని, వారి బోధనల వలన మనం గ్రహించి, వారిని నిరంతరము సడలని భక్తి విశ్వాసములతో పూజించి ధ్యానించిన యెడల తరించగలము. అందులకు తగిన శక్తి సామర్థ్యములను మనకందరికి ప్రసాదించమని వారిని ప్రార్థించుటొక్కటే మన కర్తవ్యము. తప్పక శ్రీబాబు మనలనందరిని తరింపజేసెదరు".



బళ్ళారి శాస్త్రిగారు శ్రీబాబుతో తమకు గల అనుభవమును పురస్కరించుకొని వ్రాసిన మాటలివి.

శ్రీగుడూరి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు పరశురామయ్యగారికి ఆధ్యాత్మిక శిష్యులు. శాస్త్రిగారు, వారి ధర్మపత్ని సుబ్బలక్ష్మమ్మగారు పరశు రామయ్యగారి వద్ద పూర్ణ దీక్ష పొందిన వారు. బంధుత్వ రీత్యా పరశు రామయ్యగారిని శాస్త్రి గారని పెదనాన్నగారని పిలిచే వారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్‌గా చాలా సంవత్సరాలు బళ్ళారిలో ఉండటం చేత "బళ్ళారి శాస్త్రిగారు" గానే వారు శ్రీబాబు యెక్క భక్తులందరికి పరిచయమైనారు.

1948లో శాస్త్రిగారికి విజయనగరం బదలీ అయినప్పుడు గురుదర్శనం చేసుకుని వెళ్ళవలెనని యనమదుర్రు వెళ్ళారు. అక్కడ వారికి శ్రీబాబు ప్రధమ దర్శన భాగ్యం లభించింది. శ్రీబాబు జగన్మాతను అనునిత్యమూ దర్శిస్తూ, సంభాషిస్తూ పొందే భక్తాగ్రేసరులని,

భూతభవిష్యద్వర్తమానములు తెలిసిన మహనీయులని సదా ధ్యానమగ్నులై ఉంటారని అతి నిరాడంబరులని , అపార ప్రేమమూర్తి అని చుక్కమ్మగారు శాస్త్రిగారికి పరిచయం చేశారు. తామూ పరశు రామయ్యగారూ శ్రీబాబును తమ జ్ఞానపుత్రునిగా భావించుకుంటామని చెప్పారు. శ్రీబాబుతో, శాస్త్రిగారు తమకు వరుసకు కుమారుడౌతాడని, ఆత్మ విద్యలో పరశురామయ్యగారి వద్ద పూర్ణ దీక్షను పొందిన జ్ఞానపుత్రుడని చెప్పారు. శ్రీబాబు పరశురామయ్యగారిని "నాన్నగారూ" అని పిలిచేవారు కనుక శాస్త్రిగారిని 'మీరు నాకు అగ్రసోదరులు, అన్నగారు' అని గౌరవ పూర్వకంగా పలకరించారు. ఆ పలకరింపులోనే శ్రీబాబు అందించిన ఆత్మీయతకు , అనన్య ప్రేమకు పరవశులైనారు శాస్త్రిగారు. ఆ రోజునే శాస్త్రిగారు విజయనగరం వెళ్ళిపోవలసి ఉన్నందున, శ్రీబాబుతో వారి ప్రధమ సమాగమము అంతటితో ముగిసింది.

తరగని ఆత్మవిద్యానిధి అయిన శ్రీబాబు తమ దివ్యబోధనలతో అశేష మానవాళిని జాగృతం చేయవలసి ఉన్నదని, అందుకొరకు ఒక ఆశ్రమం నిర్మించి శ్రీబాబుకు ఆ ఆశ్రమంలో స్థిర నివాసం ఏర్పరచాలని పరశురామయ్యగారు చాలా అభిలషించారు. కాని ఆ సంకల్పం నెరవేరకుండానే వారు బ్రహ్మైక్యం పొందారు. అది నెరవేర్చ వలసి ఉన్నదని చుక్కమ్మగారు ఒక సారి శాస్త్రిగారితో అన్నారు. అది ఎంతో ముదావహమైనదని, ఆవశ్యకమైనదని శాస్త్రిగారు కూడా భావించారు. అప్పటిలో రిలిజియస్ ఎండోమెంట్స్ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు శాస్త్రిగారికి చాలా సన్నిహితులు. శాస్త్రిగారు వారితో యీ విషయం ప్రస్తావిస్తే, వారు ప్రభుత్వం తరుపున అది నెరవేర్చటానికి సంతోషంతో అంగీకరించారు. శాస్త్రిగారు యీ విషయం శ్రీబాబుతో మనవి చేయగా శ్రీబాబు "అన్నగారూ! అమ్మ నన్ను తన ఒడిలో కూర్చోబెట్టుకుని అన్ని ఆశ్రమ ధర్మాల సారమును నన్ను అనుభవింపజేస్తున్నది. నేను అమ్మ ఒడిలోని బిడ్డనే గాని, ఆశ్రమాలు స్థాపించి, శిష్యులను పోగుచేసుకొని, ఉపన్యాసాలు చెబుతూ ప్రచారం చేసేటంతటి వాడిని కాను. ప్రస్తుతానికి నన్నిలా ఉండనివ్వండి" అన్నారు. ఆ ప్రయత్నం అంతటితో ఆగిపోయింది.

-సశేషం

(గత సంచిక తరువాయి) విష్ణు కథలు - రమణ ప్రసాద్

# శ్రీరామకృష్ణ పరమహంస

1866 సంవత్సరంలో శ్రీరామ కృష్ణులు సూఫీ మత సాధన తను చేసి హైందవ మత సాధనల ద్వారా తను పొందిన మహాఫలమే ఆ మార్గంలోను పొందవచ్చునని స్వానుభవంతో కనుగొన్నాడు. ఇదేవిధంగా క్రైస్తవ ధర్మాన్ని ధ్యానించి తద్గమ్యమూ, ఇతరమతాల గమ్యమూ ఒక్కటే అని గ్రహించాడు.



1873 వ సంవత్సరంలోశ్రీరామకృష్ణుడు షోడశీ పూజ అనే మహాసాధనలో తన భార్యను సాక్షాత్తు పరమేశ్వరి రూపంగా ఆరాధించాడు. కాకి మూకలైన లోకులు తన భర్త పిచ్చివాడని చెప్పుకుంటున్న ప్రలాపాలను విని కలవరపడి అతడిని సేవించటానికి దక్షిణేశ్వర్‌కి వచ్చింది. శ్రీరామకృష్ణులు ఆమె ఐహిక, ఆముష్మిక విషయాలన్నిటిలో గురుత్వం వహించాడు. వినిర్మల హృదయ అయిన శారదాదేవి తన మగని ఆశయాలను చూసి తన ప్రాణేశ్వరుడు సాక్షాత్తు పరమేశ్వరుడు అనే భావంతో అతడిని సేవించసాగింది. చంద్రుడికైనా మచ్చ ఉంది కాని ఆ దివ్య దంపతుల ప్రేమలో కామ కళంకం అణు మాత్రమైనా లేదు.

షోడశీపూజ శ్రీరామకృష్ణుని దివ్యజీవితంలో సాధన భావానికి శాంతి పాఠం. ఇకనుండి లోకానికి అతడు చేసిన దివ్య జ్ఞాన దానానికీ, అతడి జగద్గురు భావానికీ గణపతిపూజ. మనః శరీరాల మూలంగా జగజ్జనని తనకు అందించిన అఖండ విజ్ఞానాన్ని మానవాళికి అందించాడు.

శ్రీరామకృష్ణుడి జీవితాన్ని పరికిస్తే, బాల్యంనుండి అతడిలో సద్గురు వరేణ్యుడి లక్షణాలు పొడగట్టాయి. అనేకులకు ఈ బాల శుకుని పలుకులు జ్ఞానదీపికలై భాసించాయి. సాధనకాలంలో ఈ శక్తి ఎంతగానో వికసించింది.

దక్షిణేశ్వర నిర్వాహకులైన రాస్మణి, మధురనాధుని పట్ల వారికి ఆప్తుడుగా, ఇలవేల్పుగా నిలిచాడు. అతడికి బోధింపవచ్చిన గురువులు ఇతడికి నేర్పినదానికంటే తామే అధికంగా నేర్చుకుని వెళ్ళారు.

భైరవీ బ్రాహ్మణి అతడి సహచర్యంలో తన శీలంలోని లోపాలను సరిదిద్దుకొని అఖండ వైరాగ్యం అలవరచుకుంది. తోతాపురి అపూర్వమైన భక్తి రహస్యాలను అతడి వద్ద గ్రహించాడు. వివధ సాంప్రదాయాలకు చెందిన సాధకులూ, సన్యాసులూ వందలమంది దక్షిణేశ్వరానికి వచ్చి అతడి దివ్యోపదేశసారాన్ని గ్రోలారు. పండితులు అతని వచనామృతాన్ని ఆస్వాదించి ముగ్ధులై ముముక్షువులైనారు. వైష్ణవ చరణుడు, పద్మలోచనుడు, నారాయణ శాస్త్రి మున్నగు పండితులు ఆ అమృతాస్వాదనా భాగ్యాన్ని పొంది తన్మయులై, శ్రీరామకృష్ణుడు భగవదవతారమూర్తి అని భావించసాగారు. భైరవీ బ్రాహ్మణి అ సమయంలో పండిత మహాసభ జరిపి శ్రీరామకృష్ణుడు భగవదవతారమూర్తి అని లోకానికి ప్రకటించింది.

శ్రీరామకృష్ణుడు పరమహంస అని, దివ్యపురుషుడు అని లోకం గ్రహించసాగింది. సగుణ నిర్గుణ భావాలు రెండింటా బ్రహ్మానుభూతిని పొందగలుగుతూ, ఆ దివ్యానుభవంలో నిత్యకృత్యాలను అవలీలగా నెరవేర్చగలిగే మనోస్థితిని పొందాడు. ఎలాంటి పరిస్థితులలోనైనా అఖండ ప్రశాంతతయే అతడి జీవనగాన మాధుర్యమై, నిరంతర బాల్యోత్సాహమై వెలసిల్లింది.

-సశేషం

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL